


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




సంపుటి : 23 | సంచిక : 159 | ది.25-8-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో ప్రమాదం...
# ఆరా తీసిన సీఎం చంద్రబాబు

- సైన్స్ ల్యాబ్ లో ప్రమాదకర వాయువులు విడుదల
- 24 మంది విద్యార్థులకు అస్వస్థత
- బాపట్ల ఆసుపత్రికి తరలించిన సిబ్బంది
- ప్రాణాపాయం లేదన్న వైద్యులు
- డాక్టర్లతో మాట్లాడిన సీఎం చంద్రబాబు



**బాపట్ల,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** బాపట్లలోని కేంద్రీయ విద్యాలయంలో ప్రమాదం జరిగింది. సైన్స్ ల్యాబ్ లో ప్రమాదకర వాయువులు విడుదల కాగా, ఈ వాయువులు పీల్చి 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. బాధిత విద్యార్థులను కేంద్రీయ విద్యాలయ సిబ్బంది హుటాహుటీన బాపట్ల ఆసుపత్రికి తరలించారు. విద్యార్థుల ప్రాణాలకేమీ ప్రమాదం లేదని వైద్యులు పేర్కొన్నారు. కాగా, ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబా బు ఆరా తీశారు. వైద్యులతో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ముప్పు లేదని వైద్యులు చంద్రబాబుకు తెలిపారు. విద్యార్థులు పూర్తిగా కోలుకునే వరకు పర్యవేక్షించాలని ఈ సందర్భంగా అధికారులకు చంద్రబాబు నిర్దేశించారు.

# గుజరాత్ లో తెలంగాణ పోలీసుల భారీ ఆపరేషన్.. 36 మంది అరెస్ట్

**హైదరాబాద్,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** గుజరాత్ సిటీలో తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు చేపట్టిన భారీ ఆపరేషన్ సక్సెస్ అయ్యింది. ఈ మిషన్లో ఓ చార్టెడ్ అకౌంటెంట్ సహా మొత్తం 36 మంది మోస్ట్ వాంటెంటెడ్ నిందితులను అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలి పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన నిందితుల్లో ఏడుగురు సైబర్ క్రైమ్ కింగ్ పిన్స్ ఉన్నట్లు వెల్లడించారు. నిందితులపైదేశవ్యాప్తంగా మొత్తం 983 కేసులు నమోదు అయ్యాయని.. ఇందులో 11 ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్, 4 ట్రేడింగ్ ప్రాడ్స్, 4 ఫెడెక్స్ ఫ్రాడ్స్, కొరియర్ ఫ్రాడ్క్ సంబంధించిన కేసులు ఉన్నట్లు సీపీ మీడియాకు వివరించారు. కాగా, పెరిగిన టెక్నాలజీని ఆసరాగా చేసుకుని ఇటీవల సైబర్ క్రిమినల్స్ రెచ్చిపోతున్నారు. ఓటీపీ, లింక్ ల పేరుతో క్షణాల్లోనే కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ లో నమోదు అయిన కేసుల్లో విచారణ సందర్భంగా గుజరాత్ వెళ్లిన తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు ఒకేసారి 36 మంది మోస్ట్ వాంటెడ్ సైబర్ క్రిమినల్స్ అరెస్ట్ చేయడం గమనార్హం.

# తెలంగాణ పర్యాటక అభివృద్ధికి చేయూత నివ్వండి

- కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షకావత్ ను కలిసిన మంత్రి జూపల్లి




**న్యూఢిల్లీ,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధికి చేయూతనివ్వాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షకావత్‌ను రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. శనివారం ఢిల్లీలోని గజేంద్ర షకావత్ క్యాంపు కార్యాలయంలో ఆయనతో మంత్రి జూపల్లి సమావేశమయ్యారు. తెలంగాణలో టూరిజం అభివృద్ధికి కావాల్సిన వనరులు పుష్కలంగా ఉన్నాయని జూపల్లి తెలిపారు.పర్యాటక అభివృద్ధికి నిధులిస్తే టూరిజాన్ని కొత్త పుంతలు తొక్కిస్తామని ఆయన వివరించారు. దీనిపై కేంద్రమంత్రి షకావత్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ టూరిజం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. అనంతరం మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల మార్గాలను అన్వేషిస్తున్నామని, ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లుతున్నామని అన్నారు. ఎకో, వాటర్ బాడీస్, టెంపుల్, హెల్త్ అండ్ వెల్నెస్ టూరిజంకు తెలంగాణ అనుకూలంగా ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వార్షిక బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని చెప్పారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధికి.. కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా అవసరమని, నిధులు కేటాయించాలని గజేంద్ర సింగ్ షెకావత్ ను కోరినట్లు మంత్రి తెలిపారు. సీయం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నూతన పర్యాటక విధానం తీసుకువచ్చి తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి వెంట తెలంగాణ పర్యాటక శాఖ ముఖ్యకాదర్శి వాణిప్రసాద్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

**ప్రభుత్వ ఆస్తులు ఆక్రమించిన వారిపై చర్యలు తప్పవు..** అక్రమ కట్టడాల కూల్చివేతపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. ప్రభుత్వ ఆస్తులు ఎవరు ఆక్రమించిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తి అంటే ప్రజల ఆస్తి అని, దాని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని, భవిష్యత్ తరాల వారికి సంపదను కాపాడవలసిన అవసరం ఉందని.. అందుకే వాటి పరిరక్షణను చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రభుత్వ వ్యవస్థలు తామ పని తాము చేసుకుపోతున్నాయని, ప్రభుత్వం అధికారులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందని అన్నారు.

## రాష్ట్రంలో 11 నగర వనాల అభివృద్ధికి
# కేంద్రం నిధులు మంజూరు
## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**విజయవాడ,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో నగరాలు, పట్టణ ప్రాంతాల్లో నగర వనాలు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ ఆమోదం తెలియ చేసిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. 11 మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో నూతనంగా నగర వనాలు అభివృద్ధి నిమిత్తం తొలి విడతగా రూ.15.4 కోట్లను కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ నిధులను మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులతో గార్గేయపురం నగర వనం, కర్నూలుబీ కడప నగర వనం, వెలగాడ నగర వనం, నెల్లిమర్లబీ చిత్తూరు డెయిరీ నగర వనం, చిత్తూరుబీ కలిగిరి కొండ నగర వనం, చిత్తూరుబీ కైలాసగిరి నగర వనం, శ్రీకాళహస్తిబీ ప్రకాశరావుపాలెం నగర వనం, తాడేపల్లిగూడెంబీ శ్రీకృష్ణదేవరాయ కోట ఎకో పార్క్ నగర వనం, పెనుకొండబీ బత్రేపల్లి వాటర్ ఫాల్స్ ఎకో పార్క్ నగరవనం, కదిరిబీ కాశీబుగ్గ నగర వనం, పలాసబీ ఈస్టర్న్ ఘాట్ బయోడైవర్సిటీ సెంటర్ నగర వనం, విశాఖపట్నంలను అభివృద్ధి చేస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అటవీ శాఖ అధికారులతో చర్చించారు. నగర వనాలకు సంబంధించిన పనులపై ప్రస్తుతం రాష్ట్రంలో 50 నగర వనాల అభివృద్ధి వేగంగా పనులు సాగుతున్నాయనీ, రాబోయే 100 రోజుల్లో 30 నగర వనాల పనులు పూర్తి కావస్తాయని అధికారులు ఉప ముఖ్యమంత్రి గారికి వివరించారు. కేంద్రం నుంచి వస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే అవకాశాలు లభించాయని ఉప ముఖ్యమంత్రి గారు తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనం 50శాతం మేరకు ఉండాలని, ఇందులో భాగంగా నగర వనాలు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు.

**30వ తేదీన వన మహోత్సవం ..** ఈ నెల 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని, ఇందులో ప్రజలు ముఖ్యంగా యువత భాగస్వామ్యాన్ని పెంచాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి గ్రామం, పట్టణం, నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక వేడుకలా చేయాలని, ప్రభుత్వ శాఖలతోపాటు అన్ని విద్యా సంస్థలు, విశ్వ విద్యాలయాలు, పరిశ్రమలు, పేపర్ మిల్లులు, అధ్యాత్మిక సంస్థలు.. అన్నింటినీ ఇందులో పాలుపంచుకొనేలా చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# సీఎం రోజువారి సమీక్షలతో గాడిలో పడుతున్న "ఉచిత ఇసుక"

- ఇబ్బందులకు సత్వర పరిష్కారం టోల్-ఫ్రీ నంబర్ 1800-599-4599
- బుకింగ్ ప్రక్రియను లోడింగ్ కేంద్రాల నుండి వేరు చేయటంతో సత్ ఫలితాలు
- అదనపు ఛార్జీల వసూలుపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్లకు అదేశాలు



**విజయవాడ,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చేస్తున్న రోజువారీ సమీక్షల ఫలితంగా ఉచిత ఇసుక విధానం గాడిలో పడుతోంది. క్షేత్ర స్థాయికి ఉచిత ఇసుక లక్ష్యం చేరాలన్న చంద్రబాబు నాయిడు ఆకాంక్ష సాకారం అవుతోంది. ఇసుక కోసం వేచి చూస్తున్న లారీల క్యూలు తగ్గుముఖం పడుతున్నాయి. గనుల శాఖ తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తుండగా, ఒక్కొక్కటిగా సమస్యలు కనుమరుగవుతున్నాయి. లారీల యజమానులు, మధ్యవర్తులు పేరిట వసూలు చేస్తున్న అధిక ధరలను నియంత్రిటానికి ఇసుక బుకింగ్ విధానంలో తీసుకు వచ్చిన మార్పులు బుకింగ్ కేంద్రాల వద్ద లారీల రద్దీని నివారిస్తున్నాయన్నారు. సెప్టెంబరు 11న మరింత మెరుగైన నూతన ఆన్ లైన్ విధానాన్ని ఆవిష్కరించనుండగా, ఆవిధానం అమలులోకి వచ్చే వరకు వేచిచూడకుండా, ఈ మూడు వారాలు సైతం కఠిన నిబంధనలనే అమలు చేయనున్నామని గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమర్ మీనా తెలిపారు. ఉచిత ఇసుక విషయంలో ప్రజలు ఎదుర్కనే ఇబ్బందులను ఇమెయిల్-ఐడి: dm-gapsandcomplaints@yahoo.com., టోల్-ఫ్రీ నంబర్ 1800-599-4599, ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ప్రతి ఫిర్యాధు పైనా తప్పని సరిగా చర్య తీసుకుని, సంబంధిత వ్యక్తులకు అయా జిల్లా కలెక్టర్ల కార్యాలయాల నుండి తిరిగి సమాచారం అందిస్తారని అన్నారు. ఉచిత ఇసుక అందరికీ అందుబాటులోకి తీసుకు రావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఐవిఆర్ఎస్ విధానం ద్వారా ప్రతి రోజు వినియోగదారుల నుండి అభిప్రాయాన్ని సేకరిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాల వారిగా ఇసుక నిల్వలు, లోడింగ్ పరిణామం, లబ్దిదారుల సంఖ్య, అందుబాటులో కేటాయింపు తేదీ వంటి వివరాలతో ప్రతి రోజు శాండ్ బులెటిన్ ను విడుదల చేయాలని నిర్ణయించామన్నారు. వినియోగదారులకు బుకింగ్ సౌలభ్యాన్ని మెరుగుపరచి, రవాణాను సులభతరం చేసి కార్యకలాపాలను క్రమబ ద్ధీకరించటమే ప్రభుత్వ ధ్యేయమన్న మీనా, ఈ క్రమంలో విజిలెన్స్ మెకానిజంను పటిష్టం చేసి కఠిన చర్యలకు సైతం వెనకాడబోమన్నారు. సరఫరా కేంద్రాల వద్ద అధిక రద్దీని నివారించడానికి బుకింగ్ ప్రక్రియను రెవిన్యూ కార్యాలయాలకు మార్చామన్నారు. ఇసుక బుకింగ్ కోసం అయా కార్యాలయాల వద్ద ప్రత్యేక కౌంటర్లు నిర్వహిస్తున్నామని, వినియోగదారుల బుకింగ్ కోసం ప్రామాణికమైన ఇన్‌వాయిస్ విధానం పరిచయం చేసామని మీనా తెలిపారు. ఈ కేంద్రాల వద్ద వినియోగదారులకు సంబంధించిన అన్ని వివరాలను సేకరించి, మొబైల్ నంబర్, వాహనం నంబర్, చెల్లింపు వివరాలు, రవాణా రేటులతో కూడిన ఇన్‌వాయిస్‌ను వారికి అందచేస్తామన్నారు. రీచ్‌లు, స్టాక్‌యార్డ్‌ల సరఫరా సామర్థ్యం ఆధారంగా ఇన్‌వాయిస్‌లో డెలివరీ తేదీ, సమయం ఉంటుందని, రవాణా దారులు నిర్దేశించిన సమయానికి అక్కడికి చేరుకుంటే సరిపోతుందని ముఖేష్ కుమార్ మీనా వివరించారు. ఇకపై ముందుగా ఇన్‌వాయిస్‌లను బుక్ చేసుకోని, అయా రోజులలో షెడ్యూల్ చేయని వాహనాలు రీచ్/స్టాక్‌యార్డ్ వద్ద వేచి ఉండటాన్ని అనుమతించబోమన్నారు. అయా ప్రాంతాలో పోలీసు యంత్రాంగం నిఘా ఉంచాలని ఆదేశాలు జారీ చేసామని, పటిష్టంగా చెక్ పోస్టులను నిర్వహిస్తామని తెలిపారు. చెల్లుబాటు అయ్యే ఇన్‌వాయిస్‌లు ఉన్న వాహనాలను మాత్రమే అనుమతించాలని పోలీసు యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చామని, మరోవైపు స్టాక్‌యార్డ్‌లలో లోడింగ్ సామర్థ్యాన్ని పెంచడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. రవాణా ధరలు నిర్ణయించి వాటిని వినియోగదారులకు అందుబాటులో ఉంచుతామని, రిజిస్టర్డ్, వెరిఫై చేయబడిన వాహనాలు మాత్రమే రవాణా కోసం ఉపయోగించుకునేలా చూస్తామని మీనా వెల్లడించారు. స్టాండర్డ్ చార్జీలకు మించి వసూలు చేసిన రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్లు ఉచిత ఇసుకకు సంబంధించిన రోజువారి కార్యకలాపాలు, నమోదైన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై సవివరమైన నివేదికను ప్రభుత్వానికి సమర్పించేలా అదేశాలు జారీ చేసామన్నారు. నిబంధనల ఉల్లంఘన, అక్రమ మైనింగ్, అదనపు రవాణా ఛార్జీల వసూలు వంటి వాటిపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి స్వయంగా స్పష్టం చేసారన్నారు.

# వరంగల్ నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి

- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్, **ఆగష్టు 24 (వార్తాప్రభ) :** వరంగల్ పట్టణాన్ని మ-రో నగరంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం రోజున డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం లో తన కార్యాలయ సమావేశ మందిరంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో వరంగల్ నగర అభివృద్ధి పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని విస్తృత పరచడానికి, పలు అభివృద్ధి పనులు చేపట్టాడానికి తగు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు గతంలో సమావేశాలు నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్ ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన సూచించారు. ఇందుకు అవసరమైన భూముల సేకరణ చేపట్టాలని ఆయన అన్నారు. ఇప్పటి వరకు కన్సల్టెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, కుడా వైస్ చైర్మన్, కమీషనర్ అశ్విని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గౌతమ్, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, కన్సల్టెంట్లు, అధికారులు పాల్గొన్నారు.



## వార్తాప్రభ - పంచాంగం

**25-8-2024 ఆదివారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు,
జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : సప్తమి రా.3.40 వరకు
నక్షత్రం : భరణి సా.4.45 వరకు
వర్జ్యం : తె.4.20 లగా
దుర్ముహూర్తం : సా.4.40 నుండి 5.30 వరకు
రాహుకాలం : సా.4.46 నుండి 6.20 వరకు
మంచి సమయం : లేదు
సూర్యోదయం : 5.49కి
సూర్యాస్తమయం : 6.20కి



ఈనాడు రిటైర్డ్ సర్క్యులేషన్ మేనేజర్ గొరిపర్తి సాంబశివరావు కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలుపుతున్న పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్
-విజయవాడ,ఆగష్టు 24 (వార్తాప్రభ) :

## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు అనేక సమస్యలకు పరిష్కారం పొందే అవకాశం ఉంది. మరోవైపు కొన్ని పనుల కారణంగా, మీరు మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. కుటుంబ కలహాలు ఏమైనా ఉంటే అవి నేటితో ముగుస్తాయి.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ బంధువులలో ఎవరికైనా సాయం చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే వారు ఆరోగ్య పరంగా కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. మరోవైపు ఈరోజు దానధర్మాల కోసం కొంత డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుంది.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు అకస్మాత్తుగా భారీ మొత్తంలో డబ్బు అందుకోవచ్చు. ఇది మీ మనోధైర్యాన్ని పెంచుతుంది. ఈరోజు, మీ ప్రియమైన వారితో కొన్ని అడ్డంకులు ఏర్పడొచ్చు. మీ జీవిత భాగస్వామి కోసం కొన్ని కొనుగోళ్లను కూడా చేయొచ్చు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏ ప్రయత్నం చేసినా అందులో కచ్చితంగా విజయం సాధిస్తారు. ఈరోజు సమాజంలో మీ గౌరవం పెరుగుతుంది. మీ కుటుంబ జీవితంలో సంతోషంగా ఉంటుంది. అయితే సాయంత్రం అతిథుల రాక కారణంగా మీ డబ్బుల ఖర్చు పెరుగుతుంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ రోజువారీ అవసరాలను తీర్చుకోవడానికి కూడా కొంత డబ్బు ఖర్చు చేస్తారు. మీ వ్యాపారంలో జరుగుతున్న సమస్యలను మీ సోదరుడితో పంచుకుంటారు. దీని వల్ల మీకు ప్రయోజనం చేకూరుతుంది.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ జీవితంలో సంతోషంగా గడుపుతారు. వ్యాపారంలో పెద్ద లాభాలను పొందడం మీ ఆర్థిక స్థితిని బలోపేతం అవుతుంది. అయితే మీరు ఈరోజు ఆదాయానికి మించి ఖర్చు చేస్తే, అది భవిష్యత్తులో మీకు సమస్యలను కలిగిస్తుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏ ప్రయత్నం చేసినా అద్భుత విజయం సాధిస్తారు. ఉద్యోగులు ఈరోజు సకాలంలో పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నించాలి. మీ చుట్టూ ఉన్న వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు ఈరోజు చాలా జాగ్రత్తగా ఉండాలి. వ్యాపారులకు శత్రువుల నుంచి ఇబ్బందులు ఎదురవుతాయి. కాబట్టి మీరు చాలా జాగ్రత్తగా పని చేయాలి. మరోవైపు ఈరోజు మీరు చాలా ఆర్థిక ప్రయోజనాలను పొందుతారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు శారీరకంగా, ఆర్థికంగా బలాన్ని పొందుతారు. ఈ కారణంగా మీరు పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి చేస్తారు. మీ కుటుంబసభ్యుల అవసరాలను తీరుస్తారు. దీనివల్ల మీ ఖర్చులు ఎక్కువగా ఉంటాయి.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో సోదరులు, సహచరుల మధ్య విభేదాల కారణంగా వ్యాపారులకు కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. ఈ సమయంలో మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఈ సమయంలో మీ జీవిత భాగస్వామి నుండి సలహా తీసుకుంటే మంచిది.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు నిరంతరం లాభాలు వచ్చే అవకాశం ఉంది. ఈరోజు మీరు వ్యాపారానికి సంబంధించి కొన్ని ప్రయాణాలు కూడా చేస్తారు. దీని వల్ల మీకు లాభాలొస్తాయి. విదేశాల నుండి వ్యాపారం చేసే వ్యక్తులు ఈరోజు కొన్ని శుభవార్తలను వింటారు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు మానసిక ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. ఈ కారణంగా మీకు కొన్ని సమస్యలు పెరుగుతాయి. అయితే మీ తెలివితేటలతో సాయంకాలంలోపు అన్ని పనులను పూర్తి చేస్తారు.

## ద్వారంపూడి జైలుకి వెళ్లడం ఖాయం

● టీడీపీ నేతలు వెల్లడి



**కాకినాడ,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** ప్రశాంత కాకినాడ నగరంలో అక్రమాలు,అన్యాయాలు, భూ కబ్జాలు, దోపిడీలు చేసిన కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి త్వరలోనే జైలుకి వెళ్ళడం ఖాయమని కాకినాడ సిటీకి చెందిన టీడీపీ నేతలు తెలిపారు.గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి ఎన్నో అరాచకాలు చేయడంతో పాటు దొంగ బియ్యం అక్రమ ఎగుమతి, గంజాయి ఇతర మాదకద్రవ్యాలు వ్యాపారాలను చేసి ప్రోత్సహించి ఎంతో మంది యువత జీవితాలను నాశనం చేశారంటూ వారు ద్వారంపూడిపై ధ్వజమెత్తారు. కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీలు విలేకరులతో సమావేశం నిర్వహించి ద్వారంపూడి నాలుగు రోజుల క్రితం సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండ బాబు), టీడీపీ ప్రభుత్వంపై గగ్గోలు పెడుతూ రాసిన లేఖపై వారు స్పందించారు. ఈ సందర్భంగా వీరు, రమేష్, బాలాజీలు మాట్లాడుతూ గడచిన ఐదేళ్ళ వైసీపీ పాలనలో ద్వారంపూడి కాకినాడను పోర్టును ఎన్నో అక్రమాలకు కేంద్రంగా చేసుకొని తన వ్యాపారాలను కొనసాగించేవారున్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత దొంగ బియ్యం, ఇతర మాదకద్రవ్యాలు ఎగుమతి కాకుండా చెక్ పోస్టు ఏర్పాటు చేయడంతో అతను గగ్గోలు పెడుతున్నారని చెప్పారు. కాకినాడ పోర్టులో అక్రమ రవాణా జరగకుండా తాము చెక్ పోస్టు చేయగా, కార్యక్రమాలు పోర్టులో చురుగ్గా సాగేందుకు మరో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పోర్టు పేరు ప్రఖ్యాతలు పెంచుతామన్నారు.పోర్టులో కార్మికులకు నష్టం జరుగుతుందంటూ ద్వారంపూడి లేఖ రాయడం హాస్యాస్పదమన్నారు.త్వరలోనే ద్వారంపూడి అతను అరాచకాలను బహిర్గతం పరుస్తామన్నారు. ద్వారంపూడి ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి తమ కార్యకర్తల ఇళ్లను కూల్చారని, టీడీపీ జిల్లా కార్యాలయంపై దాడి చేశారని, జన సైనికులను రాళ్లతో కొట్టించారని చెప్పారు. నాడు ద్వారంపూడి చేసిన అక్రమాలను ఆరోపించామని నేడు వాటిని ఆధారాలతో జిల్లా కలెక్టరు, ఎస్పీలకు తమ నేత కొండబాబు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు, యువ నేత లోకేష్, జనసేనాని పవన్ కళ్యాణ్ వంటి వారిపై నోటు దురుసుగాను, వ్యక్తిగతంగా విమర్శించిన ద్వారంపూడిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి పెట్టమని చట్టపరంగా చర్యలు చేపడతామన్నారు. ఎన్నో అక్రమాలు చేసిన ద్వారంపూడి అతని అనుచరులను కాకినాడలో గుడ్డలు విప్పించే పరిస్థితి వస్తుందని వీరు, రమేష్, బాలాజీలు చెప్పారు. గడచిన 5 ఏళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సర్వ నాశనం చేసిన వైసీపీ, జగన్ ప్రభుత్వం వారి నాయకులు మూడు నెలల పాలన పూర్తి కాని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గు చేటంటూ వీరు, రమేష్, బాలాజీలు హేళన చేశారు.

## నిబంధనలు పాటిస్తే ప్రమాద రహిత ప్రయాణం

● నగర ఉప పోలీస్ కమీషనర్ (ట్రాఫిక్) చక్రవర్తి




**విజయవాడ,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** రహదారి భద్రత విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా వ్యవహరించాలని నగర ట్రాఫిక్ డిసిపి కె. చక్రవర్తి అన్నారు. నిబంధనలను పాటిస్తూ ప్రయాణం చేస్తే ప్రమాదరహితంగా ఇంటికి చేరుకుంటామన్నారు. నిర్మలా హైస్కూల్ లో శనివారం నిర్వహించిన ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుత పరిస్థితులలో చిన్నారులే తమ తల్లిదండ్రులకు ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి చెబుతుండటం వారి అవగాహనకు నిదర్శనమని డిసిపి చక్రవర్తి అన్నారు. చిన్న పొరపాటు అయా కుటుంబాలకు జీవితకాలపు శిక్షగా మిగిలిపోతుందన్నారు. ప్రత్యేకించి విద్యార్థులు, యువత పెరుగుతున్న ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకుని పోలీసు యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జిబి అంటోని, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ మ్యాగి తదితరులు పాల్గొన్నారు.

## పోలిశెట్టి శేషు కుటుంబానికి లితీష్ ఆర్థిక సాయం



**మైలవరం,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలో బైక్ మెకానిక్ గా పనిచేస్తున్న పోలిశెట్టి శేషు అనారోగ్యంతో శనివారం మృతి చెందారు.శేషు మృతి చెందారన్న సమాచారం తెలియడంతో మైలవరం నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు లంక లితీష్ స్థానిక తెదేపా నాయకులతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.తన సొంత నిధులు నుంచి రూ. 5000 లు ఆర్థిక సహాయం కింద లంక లితీష్ బాధిత కుటుంబ సభ్యుల కు అందజేశారు.బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో మల్లెల రాధాకృష్ణ,దూరు బాలకృష్ణ, జల్లి కృష్ణ, వేముల అంకరాజు, బుడిపూడి వెంకట్రావు, కోట బెనర్జీ,దస్తు, దాదర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## దావోజీపాలెంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం





**పెడన,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** దివంగత కొమ్మా స్వాములు ధనలక్ష్మి ల స్మారకార్థం పెడన మండలం దావోజి పాలెం గ్రామం లో శనివారంఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయింది. ఈ శిబి రాన్ని స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం స్వా ములు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సంతాప సభలో ఆయన మాటాడుతూ తన తండ్రి మాజీ శాసనసభ్యులు కాగిత వెంకటరావు చిన్ననాటి స్నేహితుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిం చడం సంతోషదాయకమన్నారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. జడ్పిటిసి అర్జా వెంకట నగేష్ మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్ ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్ నందిగామ గ్రామ సర్పంచ్ బొడ్డు చిన్నబాబు ఉప సర్పంచ్ కాగిత లక్ష్మీ నాగేశ్వరరావు అధికార టిడిపి నాయకులు పామర్తి వెంకటేశ్వరరావు అనగాని అంకాలరావు యరగాని నాగరాజు య రగాని వీరరాఘవులు నక్షత్ర దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ కొమ్మా బ్రహ్మ రావు డాక్టర్ కొమ్మ బాల సాయి తేజతో పాటు ఇతర వైద్యులు స్వరూప సింగం మణికంఠ మెగా మణికంఠ అజయ్ వరుణ్ గుణ్ణం సుధాకర్ శ్రీహరిరెడ్డి రేవంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు పేస్ట్ లు ఉచితంగా అందజేశారు. అలాగే షుగర్ బీపీ పరీక్షలు చేసి వారికి కూడా ఉచితంగా మందులను అందించారు.

## మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ గా భాధ్యతలు చేపట్టిన కె.సుధాకర్



**మైలవరం,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** మైలవరం మండలం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా కె.సుధాకర్ శనివారం భాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న హరి ప్రసాద్ ను పోలీస్ ఉన్నతాధికారులు బదిలీలలో భాగంగా వి ఆర్ కు పంపించారు.విఆర్ లో ఉన్న సుధాకర్ ను మైలవరం పిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ గా పోస్టింగ్ ఇచ్చారు.

## యల్ బిఆర్ సిఈ లో 'నేషనల్ స్పేస్ డే'




**మైలవరం,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** ఏరోస్పేస్ విభాగం నందు చంద్రయాన్ -3 మిషన్ ఇస్రో మొదటి వార్షికోత్సవం పురస్కరించుకొని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో శనివారం 'నేషనల్ స్పేస్ డే' ను ఘనంగా నిర్వహించారు.ప్రెసెంటేషన్ ఆన్ పాస్ట్ అండ్ ఫ్యూచర్ మూన్ మిషన్, ఫ్యూచర్ మాండ్ స్పేస్ మిషన్స్ బై ఇస్రో అనే టాపిక్స్ మీద ఈవెంట్ నిర్వహించాగా ఈ ఈవెంట్ లో విద్యార్థు లు ఉత్సాహంగా పాల్గొనున్నారు.ప్రోగ్రాం కోఆర్డినేటర్ డిజిటల్ పోస్టర్ అందులో నుంచి జడ్జిమెంట్ ద్వారా ముగ్గురు ని విజేతలుగా ప్రకటించి వారికి ప్రోత్సాహ కర నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. అప్పారావు,విభాగాధిపతి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి జయంతి మహోత్సవం



**గిద్దలూరు, ఆగష్టు 24 (వార్తాప్రభ) :** పట్టణంలో గల శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు తేదీ:25-08- 2024 నుండి 26-08 -2024 వరకు శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవ కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడునని దేవస్థాన అధ్యక్షులు ఒబిలిబోయిన. వెంకటయ్య తెలిపారు,ఆగష్టు 25 న ఉదయం శ్రీ విష్వక్సేనారాధన, పుణ్యాహవా చనం, మృత్స్యం గ్రహణం, అంకురార్పణ , ధ్వజారోహణ, బలిహరణం, తీర్థ ప్రసాద గోష్టి జరుగుతుంది. ఆగష్టు 26న ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, 7 గంటలకు అభిషేకం, 8 గంటలకు బాలకృష్ణ అష్టక హవనము, 10 గంటలకు కళ్యాణ మహోత్సవం, 12:30 గంటలకు లఘు పూర్ణాహుతి, మధ్యాహ్నం ఒంటి గంటకి అన్నదాన కార్యక్రమము ఉంటుంది.సాయంకాలం 3 గంటలకు ఉట్టి మహోత్సవము, సాయంకాలం 4 గంటలకు లడ్డు వేలం పాట, 6 గంటల నుండి గ్రామోత్సవం జరుగును.ఆగష్టు 27 శుక్రవారం సుప్రభాత సేవ, శాత్తుమురై తీర్థ ప్రసాద గోష్టి , శ్రీ సుదర్శన హవనము, శ్రీ మహా పూర్ణాహుతి ,కుంకుమార్చన జరుగునని వారు తెలిపారు. కనుక పై మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాల కార్యక్రమాలలో భక్తులందరూ యావన్మంది విరివిగా పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు గైకొని, కరుణాకటాక్షాలు పొందగలరని దేవస్థాన అధ్యక్షులు ఓ. వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి చల్లా.రమేష్ మరియు పాలకమండలి సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## రవీంద్రభారతి స్కూల్లో అంబరాన్ని అంటిన శ్రీకృష్ణాష్టమి సంబరాలు...



**కాకినాడ,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** జగన్నాధపురం రవీంద్రభారతి స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థిని విద్యార్థులకు కృష్ణ జన్మదినం గూర్చి వివరిస్తూ కృష్ణుడు చేసిన చిలిపి పనులు, లోక కళ్యాణం కోసం చేసిన ఎన్నో మహిమలు గుర్చి చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్డులు కృష్ణడి వేషధారణతో, గోపికల వేషధారణతో వచ్చారు. చూడటానికి చూడ ముచ్చటాగా వేష దారణలు ఉన్నాయి.కృష్ణా ష్టమి వేడుకల్లో అత్యంత కీలకమైన ఉట్టి కొట్టడంతో చిన్నారులు ఎంతో ఉత్సాహం వ్యక్తం చేశారు. కృష్ణడు, గోపికలు వేష దారణలో ఉన్న తమ పిల్లలను చూసేందుక తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠ శాలల, జోనల్, ఇన్ చార్జి ఎం. వెంకటేష్, జిజిమ్ జి ఒ ఎస్, జి ఎం రమ్య,కాకినాడ డివిజన్. ఏ. జి.. ఎం.వెంకటేష్, డి. ఐ. ఉత్తమ్ చంద్ పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు




**మైలవరం,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** స్థానిక నారాయణ స్కూల్ లో శనివారం స్కూల్ ఎ.జి.యమ్. హరిష్ బసవరాజు, ఆర్ ఐ మేక గురు ప్రసాద్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుక లు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రత్నకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు చదువు తో పాటు తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా కాపాడుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలను నారాయణ స్కూల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ఉట్టి కొట్టే కార్యక్రమాలలో పాల్గొన్నారు. చిన్నారులు కృష్ణయ్య,రాధమ్మ వేష ధారణలో ఆకట్టుకున్నారు.ఈ వేడుకల్లో ఈ-కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ అది లక్ష్మి,ఈ ఛాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ మనీషా, హైస్కూల్ డీన్ శాంసన్ , ఎ.వొ దివ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## రైతులకు మంచి సూచనలు అందించేందుకే పొలంబడి



**కోడూరు,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** రైతులకు వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించేందుకు (జి. ఏ. పి.) మంచి సూచనలు అందించడం కోసమే పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కోడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి యం శ్రీధర్ తెలిపారు. శనివారం కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ పరమైన సాంకేతిక సూచనలు, ఖర్చు తక్కువ చేసి , అధిక దిగుబడులు వచ్చే విధంగా ,మేలైన ఎరువులు,పురుగు, కలుపు నివారణకు గల సలహాలు రైతులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దివిసీమ ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ అవనిగడ్డ సీఈఓ యం వినోద్, ఉల్లిపాలెం గ్రామ వ్యవసాయ అధికారిని పి నీలిమ, రైతులు పాల్గొన్నారు.

## ఎరువులు పురుగు మందులు అధిక ధరలకు అమ్మరాదు



**కోడూరు,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** పురుగు మందులు ఎరువులు నిర్ణీత ధరలకు మించి అధిక ధరలకు అమ్మ రాదని కోడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి యం శ్రీధర్ తెలిపారు. శనివారం కోడూరులో ఎరువులు షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు అవసరమైన అన్ని ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచే విధంగా చూడాలని డీలర్లకు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల సిఫార్సుకు మించి రైతులు పొలంలో ఎరువులు పురుగు మందులు వాడరాదని తెలిపారు.

## పరుగు పందెంలో ప్రతిభను కనబరిచిన "రవితేజ స్కూల్" విద్యార్థి



**కోడూరు,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** ఈ నెల 29వ తేదీన జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవనిగడ్డ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో అవనిగడ్డ నియోజక వర్గ స్థాయిలో అండర్ 17 బాలురకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించగా కోడూరు లోని రవితేజ ఇంగ్లీషు మీడియం పాఠశాలకు చెందిన కొప్పనాతి శివసన్ని (10వతరగతి) 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడని పాఠశాల ప్రిన్సిపాల్ కొరివి అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రవితేజ స్కూల్ డైరక్టర్ వల్లభనేని వరప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ కోట వెంకటేశ్వరరావు, పాఠశాల గౌరవ సలహాదారు కోట సుబ్బారావు విద్యార్థి అభినందనలు తెలియజేశారు. ఈనెల 29వ తేదీన అవనిగడ్డలో జరిగే జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలలో విద్యార్థికి బహుమతి అందజేస్తారని తెలియజేశారు.

## వీరవల్లి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన మైనం శ్రీనివాస్



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ సర్కిల్ లోని వీరవల్లి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ గా మైనం శ్రీనివాస్ శనివారం ఉదయం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన మేడిబోయిన చిరంజీవి ని మచిలీపట్నం వి ఆర్ కు పంపించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ గుడివాడ ఒన్ టౌన్ నుండి ఇక్కడికి వచ్చారు. గతంలో గన్నవరం, విజయవాడ , సైబర్ క్రైమ్ లో పని చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ శ్రీనివాస్ కు పోలీస్ స్టేషన్ సిబ్బంది పుష్ప గుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి : న్యాయమూర్తి గౌరీ శంకర్



**అమలాపురం,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** అమలాపురం శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా అమలాపురం జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వి.గౌరీ శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్ ,గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా విద్యార్థులు ఉండాలన్నారు.భారత న్యాయవ్యవస్థకు సంబంధించిన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు.అలాగే ఇటీవల కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ చూపిన విద్యార్థులను.ఉద్యోగాలు సంపాదించిన యువతను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కె.వి. నరసింహారావు.ప్రిన్సిపాల్ కే.మనోహర్.ఏవో కరాటం ప్రవీణ్.వై.వరప్రసాద్. కే.శ్రావణ్ దిలీప్. బి.శ్రీనివాస్,సూర్య కుమారి.హేమ విజిత,జాన్ పాల్,సంసోన్,శ్రీలక్ష్మి,సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు,న్యాయవాదులు భాస్కర్ శాస్త్రి డివిఎస్ బాబి తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 24 (వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటకు చెందిన సప్పిడీ వారి వివాహ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శనివారం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. మూసాపేట్ వాస్తవ్యులు సప్పిడి దశరథ ఆహ్వానం మేరకు కూకట్ పల్లి ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో జరిగిన వారి సోదరుడు సప్పిడీ జగన్ మోహన్ పుత్రిక అలేఖ్య మరియు అల్లుడు సాయి అక్షిత్ ల వివాహ మహోత్సవంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను అభినందించి శివపార్వతులగా ఎల్లపుడూ సంతోషంగా అందరికీ ఆదర్శంగా ఉండాలని ఆశీర్వదించారు,మిత్రుడు,శ్రేయోభిలాషి సప్పిడీ శ్రీనివాస్ తో కలిసి పెళ్లికి వచ్చిన ప్రముఖులను కలిశారు.

## పంచశీల పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు




**కూకట్ పల్లి, ఆగస్ట్ 24 (వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట పంచశీల స్కూల్ లో శనివారం కృష్ణాష్టమి పండుగ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు . విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాసు మాట్లాడుతూ శ్రీకృష్ణాష్టమి పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలి- ఐక్య విద్యార్థి సంఘాలు



**మందమర్రి ఆగస్టు 24:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ రోజు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురుకులాల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ,పక్కా భవనాలు నిర్మించాలని కోరుతూ కాలేశ్వరం జోనల్ ఆఫీసర్ గారిని కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్మరియు రేగుంట క్రాంతి కుమారు లు మాట్లాడుతూ....కాలేశ్వరం పరిధిలోని చాలా గురుకులాలు అద్దె భవనాల్లో వసతులు లేకుండా నడుస్తున్నాయని, సదరు అద్దె భవనాల్లో విద్యార్థులకు సరిపడా స్నానాల గదులు లేక,మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు అందాల్సిన భోజనం మేనూ ప్రకారంగా పెట్టడం లేదని ఆహార పదార్థాల సప్లైదారులు నాసిరకం వస్తువులను సప్లై చేస్తున్నారని,వారిపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు

# నిర్లక్ష్యానికి ఆవు బలి!!

■ విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి ■ బాధిత యజమానికి నష్టపరిహారం అందించాలి ■ రాజు నాయక్, బామ్లా నాయక్ తండా మాజీ సర్పంచ్



**పెద్దపల్లి/ పాలకుర్తి: ఆగస్టు 24 (వార్తాప్రభ ప్రతినిధి )**నిర్లక్ష్యానికి ఆవు బలి అయినదని, ఆవు మృత్యువాత పడడానికి కారకులైన విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు బామ్లా నాయక్ తండా మాజీ సర్పంచ్ రాజు నాయక్. 25 కేవీ ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ షాకుకు గురై బదావత్ తిరుపతి అనే యజమానికి చెందిన ఆవు మరణించినది అని, ఇలాంటి సంఘటన జరగడం ఈ మధ్యకాలంలో మూడోసారి అని ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. జిల్లా కలెక్టర్ స్పందించి సంఘటనకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బాధ్యులపై చర్యలు తీసుకొని ఆవు యజమానికి నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రాజు నాయక్ డిమాండ్ చేశారు.

## ఆసుపత్రిని ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలి!!

■ రోగుల పట్ల ఓపికగా వైద్య సేవలు అందించాలి■ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ 100% నిషేధం355 పడకల భవన నిర్మాణం జూలై నాటికి పూర్తి చేయాలి ■ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం ఎమ్మెల్యే



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 22 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని నిత్యం శుభ్రంగా పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి అని ఆసుపత్రి అధికారులకు



దిశా నిర్దేశం చేశారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు శనివారం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) కళాశాలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, ప్రిన్సిపల్ హిమ బిందులతో కలిసి సమావేశం నిర్వహించారు ఎమ్మెల్యే. రోగుల పట్ల ఓపికగా వైద్య సిబ్బంది ప్రవర్తిస్తూ వైద్య సేవలు అందించాలి అని సూచించారు. మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ 100% నిషేధం అని సంఘటనలు జరగకుండా ప్రతి నెల ఆంటీ ర్యాగింగ్ టీం ద్వారా అవేర్నెస్ ప్రోగ్రామ్స్ కండక్ట్ చేయాలి అని తెలిపారు. 355 పడకల భవన నిర్మాణం జూలై నాటికి పూర్తి చేయాలి అని ఆదేశించారు. సమావేశంలో నగర మేయర్, కమిషనర్ పాల్గొన్నారు.

## తాడిబోయిన రామస్వామి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జన్మ దిన వేడుక - ఘన నివాళి



**శేరిలింగంపల్లి,ఆగస్ట 24 (వార్తాప్రభ):**భారతరత్న మదర్ థెరిస్సా జయంతి వేడుకలను ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శనివారం మాదాపూర్ డివిజన్ పరిధిలో గల స్వాతి హైస్కూల్ లో కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పుష్పంజలి ఘటించి, కొవ్వొత్తులు వెలిగించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య దేవారెడ్డి విజయలక్ష్మి (హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ) విచ్చేసి "ఈ సమాజంలో మానవసేవే మాధవసేవగా భావించి, సేవలందిస్తున్న కర్మయోగులైన సత్యసాయి సేవా సంస్థలకు చెందిన దుగ్గిరాల సత్యప్రకాష్, దుగ్గిరాల సుజాత, దయాసాగర్,తపస్వి అనాధ శరణాలయానికి సంబంధించిన శాంతి,సాయినేత్ర ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మూగల రఘునందన్ రెడ్డి,రోటరీక్లబ్ అధ్యక్షురాలు శశిరేఖ లకు మదర్ థెరిస్సా సేవారత్న పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. తదనంతరం ముఖ్య అతిథి ఆచార్య దేవ రెడ్డి విజయలక్ష్మి మాట్లాడుతూ.. మదర్ థెరీసా తన సామాజిక సేవల ద్వారా ప్రపంచ స్థాయి గుర్తింపు పొంది,తన వ్యక్తి గత జీవితాన్ని త్యాగం చేసి, కష్టాలలో ఉన్న వారిని



వెతికి మరీ సాయమందించిందన్నారు. ఆమె జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం.నేటి యువత ఆవిడ యొక్క సేవా తత్పరతను ఆదర్శంగా తీసుకుని, సేవాభావం అలవర్చుకోవాలన్నారు. అవార్డు గ్రహీతలు మరింతగా బాధ్యతతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ యువతలో స్ఫూర్తిని నింపాలి. గీతాచార్యులు చెప్పినట్టుగా "కర్మయోగులనగా స్వచ్ఛందసేవా సంస్థ సభ్యులే" అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాగం మల్లికార్జున యాదవ్,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు,వి. ఫణికుమార్,మూర్తి,వాణి సాంబశివరావు,డాక్టర్ బి సి రామన్న,పాకాలపాటి శ్రీనివాస్,కృష్ణా రావు పాల్గొన్నారు.

# చెరువు ను కబ్జా చేసిన సినీ హీరో నాగార్జున

### "ఎన్ కన్వెన్షన్"ను నేలమట్టం చేసిన అధికారులు

**శేరిలింగంపల్లి,ఆగస్టు 24 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్, ఖనమెట్ పరిధిలోగల తుమ్మిడికుంట చెరువు కబ్జాకు గురైందని గత ప్రభుత్వ హాయంలో పర్మిషన్లు ఇచ్చి చెరువులను కబ్జాకు గురి చేశారని ఫిర్యాదు మేరకు..టాలీవుడ్ హీరో నాగార్జునకు సంబంధించిన "ఎన్ కన్వెన్షన్" నేలమట్టం అయ్యింది. హైటెక్ సిటీ రోడ్డులో ఉన్న తుమ్మిడి కుంట చెరువులో మూడున్నర ఎకరాల స్థలం కబ్జా చేసి..ఎన్ కన్వెన్షన్ నిర్మించారు. దీనిపై వచ్చిన ఫిర్యాదుతో హైడ్రా అధికారులు విచారణ జరిపి చర్యలు చేపట్టారు. తుమ్మిడి చెరువును పూడ్చివేసి ఎన్ కన్వెన్షన్ నిర్మించినట్టుగా గుర్తించారు. శనివారం తెల్లవారుజాము నుంచి హైడ్రా కమిషనర్ ఏవి. రంగనాథ్ (ఐపీఎస్) ఆధ్వర్యంలో ఎన్ కన్వెన్షన్ కూల్చివేస్తున్నారు. చెరువులు,కుంటలు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ పరిధిలోగల అక్రమ కట్టడాలను నిర్మోహమాటంగా కూల్చివేస్తామని హెచ్చరించారు, అదే క్రమంలో ఈ కూల్చివేతల పరంపర కొనసాగుతుందని హైడ్రా కమిషనర్ తెలిపారు. నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ను కూల్చివేస్తుంది హైడ్రా.. పోలీసులు బందోబస్తు మధ్యలో కూల్చివేతలు చేపట్టారు అధికారులు. తుమ్మిడికుంట కు సంబందించిన బఫర్లో ఎన్ కన్వెన్షన్ నిర్మాణాలను చేపట్టారు అని అనేక ఫిర్యాదులు రావడంతో కూల్చివేతలు జరుపుతున్నారు అధికారులు. చెరువులు కుంటలను రక్షించడమే హైడ్రా కమిషన్ లక్ష్యం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా.. చెరువులు, కుంటలు,నాలాలు,ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలపై ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. అయితే గతంలో హాట్ టాపిక్గా మారిన ఎన్ కన్వెన్షన్( నాగ్ కన్వెన్షన్ హాల్) వివాదం మరోసారి తెర మీదకు వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో ఈ కట్టడం అక్రమంగా జరిగిందని.. చెరువు భూమిని కబ్జా చేసి కట్టారనే వార్తలు వచ్చాయి. అయితే తాజాగా హైడ్రా అక్రమ కట్టడాలపై విరుచుకు పడుతుండటంతో.. తుమ్మిడికుంట చెరువును కబ్జా చేసి.. ఎన్ కన్వెన్షన్ నిర్మించారని హైడ్రా కమిషనర్ రంగనాథ్కు జనం కోసం సంస్థ ప్రతినిధి భాస్కర్రెడ్డి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులో తుమ్మిడికుంట చెరువులోని 3.30 ఎకరాల స్థలంలో ఎన్ కన్వెన్షన్ కబ్జా చేసి కన్వెన్షన్ హాల్ నిర్మించారని.. ఈ అక్రమ కట్టడాలపై హైడ్రా చర్యలు తీసుకుని.. తుమ్మిడికుంట చెరువుకు పూర్వవైభవం తీసుకురావాలని.. తన ఫిర్యాదులో రాసుకొచ్చారు. దీంతో డాక్యూమెంట్స్ పరిశీలించి.. ఆక్రమించిన స్థలాల్లో కట్టిన ఎన్ కన్వెన్షన్ నిర్మాణాన్ని కూల్చి వేస్తున్నారు.





వార్తా ప్రభ

## హైదరాబాద్

## బాల్య మిత్రుల ఆర్థిక సహాయం !!

■ 12000 రూపాయలు 125 కేజీల బియ్యం అందజేత



**పెద్దపల్లి/ రామగుండం: ఆగస్టు 24 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం జడ్పీ పాఠశాలలో 1987వ సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన సొన్నాయిల నరేందర్ అనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న తమ చిన్ననాటి మిత్రులు నేరుగా అతని ఇంటికి వెళ్లి 12 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 125 కేజీల బియ్యం అందజేశారు. ఆస్ట్రేలియాలో స్థిరపడిన నరేందర్ మిత్రుడు భాగ్యనగరం రాజాబాబు పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేసి మిత్రుడిని బాధపడొద్దు అని ఇతరత్రా సహాయానికి బాల్య మిత్రులందరం తోడుగా ఉంటామని తెలిపారు. బిజెపి నాయకులు కందుల పోషం 2000 రూపాయలను అందించారు.

## అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 24 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం బెంగళూరు నుండి విచ్చేసిన సంగీత ఇయర్ తన భరతనాట్య ప్రదర్శనలో భాగంగా పుష్పాంజలి,శాంతాకారం, త్యాగరాజ కృతి, అన్నమాచార్య కీర్తన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. సత్యం డాన్స్ అకాడమీ కూచిపూడి నాట్య గురువర్యులు మేళ్లచెరువు కామేశ్వరి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో పూజ,మధురాష్టకం,కృషం వందే జగద్గురుమ్,కస్తూరి తిలకం,దేహి,కొలువైతివా, శివాష్టకం,తారంగం,అన్నయ్య సంకీర్తన అంశాలను కళ్యాణి, అక్షిత,కీర్తన,సర్వాణి,శ్రీయ, అనన్య,మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలి

### బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతిపత్రం



**తొర్రూర్ ఆగస్టు 24 (వార్తా ప్రభ)** భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆద్వర్యంలో శనివారం తొర్రూరు మండల తహశీల్దార్ వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈసందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ ప్రకారం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి జనాభా దామాషా ప్రకారం పదిశాతం రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్పి ఎనిమిది నెలలు గడిచినా ఇంత వరకూ దాని ఊసెత్తకుండా గిరిజనులను చేస్తున్నారు అని, తక్షణమే చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ, గిరిజన గూడేలలో మరియు తండాల్లో రోడ్డు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆదివాసీ గూడేలలో మరియు తండాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన గిరిజన యువతకు ఎస్టీ కార్పోరేషన్ మరియు ఐటీడీఏ ల ద్వారా పది లక్షల రూపాయల రుణాన్ని స్వయం ఉపాధి కై మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గట్ల భరత్,చెన్నోజు విజయ్ కుమార్, నడిగడ్డ ఉపేందర్, శివ ,నడిగడ్డ సందీప్,నూకల నవీన్,శీలం శ్రీనాథ్,భాస్కర్ నాయక్, భూక్యా నాగేష్, ధరావత్ తేజస్,మాదగాని వరుణ్, సతీష్,సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## అప్పట్లో ఉద్యోగులు.. ఇప్పుడు వలంటీర్లు.. అదేసెగ..!

కూటమి సర్కారుకు పెద్ద చిక్కే ఎదురు కానున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం వలంటీర్ల వ్యవహారం.. రాజకీ యంగా ఎలా ఉన్నా.. నిరుద్యోగుల పరంగా మాత్రం ఇబ్బందిగానే ఉంది. తమను పట్టించుకోకపోవడం.. తమకు ఇచ్చిన హామీ మేరకు వేతనాలు ఇవ్వకపోగా.. అసలు విధుల నుంచి పక్కన పెట్టడాన్నివారు సహించలేక పోతున్నారు. కూటమి సర్కారు ఏర్పడి మూడు మాసాలు అవుతున్న నేపథ్యంలో ఇప్పటి వరకు వలంటీర్ల గురించి ఎక్కడా ప్రస్తావించలేదునిజానికి ఎన్నికలకు ముందు మాత్రం వలంటీర్లను తీసేసేది లేదన్నారు. అంతేకాదు.. వారికి రూ.10 వేల చోప్పున గౌరవ వేతనం కూడా ఇస్తామని చంద్రబాబు పదే పదే చెప్పారు. దీంతో తమ జీవితాలు మారతా యని వలంటీర్లు భావించారు. దీంతో అప్పటి వరకు వైసీపీకి అనుకూలంగా చాలా మంది వలంటీర్లు.. అనూహ్యంగా కూటమి వైపు పయనం చేశారు. క్షేత్రస్థాయిలో కూటమి నాయకులు చెప్పింది విన్నారు. వారు చెప్పినట్టే చేశారు. దీంతో కూటమి ఘన విజయం దక్కించుకుంది.కానీ, ప్రభుత్వం ఏర్పడి మూడు మాసాలు చేరువ అవుతున్నా..ఇప్పటి వరకు వలంటీర్ల గురించి పట్టిం చుకున్న పాపాన పోలేదు. ఇది వారిని తీవ్రంగా బాధిస్తోంది. దీంతో ఇప్పటి వరకు మౌనంగా ఉన్న వలంటీర్లు.. గత రెండు రోజులు రాష్ట్ర స్థాయిలో సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటికే జిల్లాల స్థాయిలో భేటీ అవుతూ.. సర్కారుపై వత్తిడి పెంచే దిశగా ఆలోచన చేస్తున్నారు. ఈ క్రమంలో నిరసనలకు పిలుపునివ్వాలని వలంటీర్ల నాయకులు భావిస్తున్నారు.త్వరలోనే విజయవాడలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించాలని వలంటీర్లు భావిస్తున్నారు. తద్వారా.. వారు తమ డిమాండ్లను సర్కారు ముందు ఉంచనున్నారు.న ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని.. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరుతున్నారు. అదేవిధంగా గత రెండు మాసాలు గా నిలిపేసిన వేతనాలను కూడా తక్షణం చెల్లించాలన్నది వారి ప్రధాన డిమాండ్‌గా ఉంది. ఈ నేపథ్యం లో గతంలో వైసీపీ సర్కారుకు ఉద్యోగుల నుంచి ఎదురైన సమస్యే ఇప్పుడు వలంటీర్ల రూపంలో కూటమి సర్కారుకు కూడా ఎదురు కానుందని అంటున్నారు పరిశీలకులు.

## విజయవాడ క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి

■ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని, అంతర్జాతీయ, జాతీయ పోటీల్లో రాణించిన క్రీడాకారులను అభినందించి మరిన్ని పతకాలు సాధించాలని అన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆర్టిస్టిక్ పోటీల్లో ఎన్నో పతకాలను సాధించిన చైత్రదీపిక, దియాశ్రీ లను విజయవాడ మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ర, శనివారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో అభినందించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన ఎన్ఎస్ఎం స్కూల్లో 9వ తరగతి చదువుతున్న చైత్రదీపిక ఇటీవల పొల్లాచి (కోయంబత్తూరు) లో ఆగస్టు 7 నుండి 11 వరకు జరిగిన 2వ ఇండియా స్కేట్ గేమ్స్,2024 లో 14 -17 %ఖుస్త్రవ% గ్రూప్ లో ఆర్టిస్టిక్ స్కేటింగ్ లో మూడు పతకాలు-సోలో డాన్స్ (రజతం), ఫ్రీ స్కేటింగ్ (రజతం) మరియు క్వార్టెట్ (కాంస్యం) సాధించింది మరియు 59వ,60వ,61వ,రోలరు స్కేటింగ్ నేషనల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకుంది మరియు గతేడాది బిజినింగ్ చైనా లో జరిగిన 19వ, ఆసియన్ రోలరు స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటిలులో పసిడి పతకాలు సాధించగా కమిషనర్ ధ్యానచంద్ర అభినందించారు. ఈ సంవత్సరం కూడా అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు.అలాగే 11 -14 వయస్సు గ్రూప్ లో దియాశ్రీ-పెయిర్ స్కేట్లో (కాంస్యం) మరియు సోలో డాన్స్ (రజతం) పతకాలు సాధించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని విజయవాడ మునిసిపల్ కమీషనర్ ని వారి కార్యాలయంలో చైత్ర శనివారం మర్యాదపూర్వకంగా కలవగా కమిషనర్ ధ్యానచంద్ర అభినందనలు తెలిపి, రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రని కు, జిల్లా కు మరియు విజయవాడ క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటాలని మునిసిపల్ కమీషనర్ ఆమెకు సూచించారు.

## ఠాగూర్ పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**అనుమసముద్రంపేట ఆగస్టు 24 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ఠాగూర్ పాఠశాల లో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహి ంచారు. పాఠశాల కరస్పాం డెంట్ సిహెచ్ కె రమణారెడ్డి ప్రధా నోపాధ్యాయులు కే దొర స్వామి రెడ్డిల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వ హించారు. ఈ వేడుకలలో విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణుని గోపికల వేషధారణలతో నృత్య ప్రదర్శనలు చేయడం జరిగింది.అదేవిధంగా చిన్ని కృష్ణులు వెన్నను దొంగలించి తినడం కృష్ణులు పిల్లలచే అడుగులు వేయించడం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్తుకు బానిసలు కాకండి... బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోకండి

■ కొత్తపేట పోలీసు స్టేషన్ సి ఐ ఎస్ కొండలరావు హితవు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 24 :(వార్తా ప్రభ ప్రతినిధి )**మత్తుకు బానిస కావద్దని బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని కొత్తపేట పోలీసు స్టేషన్ సి ఐ ఎస్ కొండలరావు హితవు చెప్పారు. కాకరపార్తి భవన్నారాయన కళాశాలలో ఆ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో యాంటీ డ్రగ్స్ ఏవైర్నే కార్యక్రమంలో ఆయన విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాలు వల్ల జీవితాలు ఎలా తారుమారు అవుతాయో వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పగా చదివించి ఉన్నత శిఖరాల్లో చూడాలని ఆరుగాలం శ్రమించిన కళాశాల్లో చేర్పిస్తున్నారని అలాంటి వారి ఆశలు ఆవిరై పోకుండా ఉండాలంటే విద్యార్థులు దృష్టి చదువులపై మాత్రమే కేంద్రీకృతమై ఉంచాలన్నారు. చెడు అలవాట్లు చెడు స్నేహితులు ప్రభావం మీ మీ పై లేకుండా జాగ్రత్తగా చదవాలని సి ఐ సలహా ఇచ్చారు. ప్రతిఒక్కరు నిశ్చలమైన ఆలోచనలు అలవర్చుకోవాలి.చదువుకోవడం అనేది ఓ లక్ష్యంగా సాగాలని హితవు పలికారు. అన్ని అనార్థాలకు కేంద్రమైన మాధకద్రవ్యాల జోలికి పోకుండా ఎవ్వరి బంగారు బాటను వారే ఎంచుకోవడానికి మనస్సుని అదుపులో ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.సిటీ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు ప్రకారం డి సి పి,వెస్ట్ జోన్ ఏ సి పి ఆధ్వర్యంలో జరిగిన ఈ యాంటీ డ్రగ్ ఎవర్నెస్ ప్రోగ్రాంలో సి ఐ తో పాటుగా కే బి ఎన్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి నారాయణరావు కూడా తనదైన శైలిలో విద్యార్థులకు మాధకద్రవ్యాల వల్ల జరిగే అనార్థాల గూర్చి వివరించారు.

## భవానిపురం ట్రాఫిక్ సెక్టార్ లో సంస్కరణలకు శ్రీకారం

■ ఏపీఎస్ ఆర్టీసీ సిటీ బస్సులతోనే తొలి అడుగులు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ట్రాఫిక్ పోలీసులు కొత్తగా భాద్యతలు చేపట్టగానే ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో భాగంగా కొత్త సంస్కరణలు దిశగా అడుగులు వేస్తుంటారు. అదే విధంగా భవానిపురం సెక్టార్ ట్రాఫిక్ సి ఐ గా ఇటీవలే భాద్యతలు చేపట్టిన ఎమ్ సురేష్ కూడా ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో భాగంగా తొలి అడుగులు ఏపీఎస్ఆర్టీసీ సిటీ బస్సులు బస్ స్టాఫ్ వేపు వేస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం, ట్రాఫిక్ జామ్,అస్తవ్యస్త ట్రాఫిక్ కి కారణాలు 50 శాతం ఆటోలైతే 50 శాతం ఆర్టీసీ సిటి బస్సులేననే అభిప్రాయానికి వచ్చిన ట్రాఫిక్ సి ఐ ఎమ్ సురేష్ ఆర్టీసీ సిటీ బస్సులపై దృష్టి సారించారు.ఆర్టీసీ సిటీ బస్సులకు కేటాయించిన బస్ స్టాపుల్లో వారిని ఆపకుండా డ్రైవర్లు ఇష్టారాజ్యంగా అపుతున్నారని సి ఐ గ్రహించారు. అందుకే శుక్రవారం ఉదయం చిట్టినగర్ సర్కిల్లో కాపుకాసి ఆర్టీసీ సిటీబస్సు ఎక్కడెక్కడ ఆపాలో డ్రైవర్, కండక్టర్ లకు తగిన చూచనలిచ్చారు. శ్రీనివాస్ మహల్ వైపునుండి వచ్చే బస్సులు చిట్టినగర్ లోని శ్రీలీల కూల్ డ్రింక్స్ ఎదురుగా స్పీడ్ బ్రేకర్ వెనుకే ఆపాలని ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ లకు తగిన సూచనలు ఇచ్చారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని అన్ని చోట్లా ట్రాఫిక్ పోలీసులు కేటాయించిన నిర్దిష్టమైన స్థలంలో మాత్రమే ప్రయాణికులని దించడం గాని ఎక్కించుకోవడంగాని జరగాలని ఆదేశించారు. వారి ప్రయత్నం విజయవంతం కావాలని ఆశిద్దాం.

## శ్రీ గాయత్రిలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**పొదలకూరు ఆగష్టు 24 (వార్తాప్రభ)** పట్టణంలోని శ్రీ గాయత్రి విద్యామందిర్ లో శనివారం ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఆవరణమంతా రంగవల్లికలతో నింపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరయ్యారు.ముందుగా శ్రీకృష్ణుడి ప్రతిమకు ప్రత్యేక పూజలు చేశారు.విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు అవతార మూర్తి అని కొనియాడారు.ఆయన లీలలు కోకొల్లలు అని అన్నారు. గోపికలను ఆటపట్టించినా వెన్న దొంగతనం చేసినా ఓ పక్క చెలువల చీరలు దొంగలించి చిలిపి కృష్ణుడు అనిపించుకున్నా.మరో పక్క ద్రౌపది మానాన్ని కాపాడి అన్నగా అభయం ఇచ్చాడు.. ఆయన లీలలన్నీ లోక కళ్యాణార్ధమేనని కొనియాడారు.. విద్యార్థులు ఆయన లీలల్లోని భావాన్ని గ్రహించాలన్నారు. అలాగే ఆయన బోధించిన భగవద్గీత సారాంశాన్ని బాల్యం నుండే పఠించాలన్నారు. విద్యార్థుల వేషధారణ ఆకట్టుకుంది.చిన్నారుల నృత్యాలు అలరించాయి. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి ఉట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు ఏడుకొండలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి త్రాగునీటి కుళాయి సర్వేను పరిశీలించిన నగర కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుగుతున్న ప్రతి ఇంటికి త్రాగునీటి కుళాయి సర్వేను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం గవర్నర్పేటలో జరుగుతున్న సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గవర్నర్పేటలో వార్డ్ అడ్మిన్ సెక్రటరీ, ఎమినిటీస్ సెక్రటరీ చేస్తున్న ప్రతి ఇంటికి త్రాగునీటి కుళాయి సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రతి అసెస్మెంట్ కి ఖచ్చితంగా ఈ సర్వేను నిర్వహించాలని, నిర్వహించిన సర్వే నివేదికను ఎటువంటి తప్పులు లేకుండా ఆన్లైన్లో జాగ్రత్తగా నమోదు చేయాలని అన్నారు. ఇప్పటివరకు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న 233121 అసెస్మెంట్లకు ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి సర్వే నువ్వు పూర్తి చేశారని, దాదాపు 94% సర్వే పూర్తయిందని,ప్రతి ఇంటికి త్రాగునీటి కుళాయి100% సర్వేను సత్వరమే పూర్తి చేసి నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సర్కిల్లో ప్రతి ఇంటికి కూడా ఈ సర్వే ను వేగవంతంగా నిర్వహించేటట్టు జోనల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలని, రెవెన్యూ, ఇంజనీరింగ్, అధికారుల సహకారంతో సత్వరమే ప్రతి ఇంటి కి త్రాగునీటి కులాయి సర్వేను పూర్తి చేసి నివేదికన సమర్పించాలని కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతోపాటు డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాటర్ సప్లై రామ కృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ బి. శ్రీనివాస్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ నర్మదా, సచివాలయం సెక్రటరీలు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామికి ఘనంగా పూజలు

**చేజర్ల ఆగస్టు 24 (వార్తాప్రభ)** శ్రీ శ్రీ శ్రీ వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాల్లో బాగంగా మండలంలోని గాలిపాలెంలో వెలసియున్న భగవాన్ వెంకయ్య స్వామికి శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు.ఉదయం సుప్రభాత సేవ లలిత సహస్ర నామార్చ కార్యక్రమం పూజారులు నిర్వహించారు.మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం రంగురంగుల విద్యుత్ కాంతుల మధ్య వెంకయ్య స్వామి బ్రహ్మోత్సవం ఘనంగా నిర్వహించారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని గాలిపాలెం శ్రీహరి స్వామి తెలిపారు.ఉదయం నిర్వహించిన కోలాట ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. మండలంలోని పుల్లనీల్లపల్లి నాగులవెల్లటూరులో వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

## శ్రీరామ్ వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని



**కనిగిరి ఆగస్టు 24 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం వాస్తవ్యులు ప్రముఖ రియల్టర్ శ్రీరామ్ శ్రీనివాసులు, రత్నకుమారి దంపతుల ద్వితీయ పుత్రిక చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి డాక్టర్ సంధ్య, పామూరు మండలం వెంకటాపురం వాస్తవ్యులు చెన్నం శెట్టి వెంకట నారాయణ, విజయలక్ష్మి దంపతుల ఏకైక పుత్రుడు డాక్టర్ వీర నరేంద్ర వర్మ ల వివాహ వేడుకలు పామూరులోని పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపం నందు శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. సిఎస్ పురం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి, కదిరి ప్రకాశరావు, కదిరి పార్థసారథి, డాక్టర్ గద్దె ఏడుకొండలు, పువ్వాడి వెంకటేశ్వర్లు దంపతులు, అల్లు శ్రీనివాసులు దంపతులు, బుజ్జి బ్రదర్స్, పోక నాయుడు బాబు, శ్రీరామ్ వారి బంధుమిత్రులు, చెన్నం శెట్టి వారి బంధుమిత్రులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## శ్రీ రాధాకృష్ణుల కళ్యాణ మహోత్సవానికి బైరెడ్డి, దారపనేని కి ఆహ్వానం



**కనిగిరి ఆగస్టు 24 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు పంచాయితీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో శ్రీ ఆవుదేవర మరియు శ్రీ రాధాకృష్ణ దేవాలయంలో కృష్ణాష్టమి సందర్భంగా రాధాకృష్ణుల కళ్యాణ మహోత్సవము సోమవారం నిర్వహిస్తున్న నేపథ్యంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య, బాలాజీ జ్యువెలర్స్ ప్రొప్రైటర్ గుత్తి వెంకటరాజాలకు శనివారం దార పనేని క్యాంపు కార్యాలయంలో శ్రీ ఆవుదేవర మరియు శ్రీ రాధాకృష్ణ దేవాలయం నిర్వహణ కమిటీ వారు తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చెనికల కొండయ్య (పెద్దాయన) కొండల్ రావు, శివకృష్ణ, సురేష్, మనోజ్, మల్లికార్జున, ప్రభాకర్, మహేంద్ర, బొద్దు కళ్యాణ్ ఆహ్వాన పత్రిక అందజేశారు.

## తప్పిపోయిన బాలుడు.... గంటల వ్యవధిలోనే పిన్నివడికి చేర్చిన కొత్తపేట పోలీసులు

విజయవాడ టూ టౌన్ పోలీసుల పనితీరుపై స్థానికుల ప్రశంసల జల్లు

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుమారు ఆరు సంవత్సరాల బాలుడు తన పిన్ని వద్ద పెరుగుతున్నాడు. శనివారం ఉదయం



ఇంటి ముందు అటా డుకొంటూ దారితప్పాడు ఇంటి దారి తెలియక బాలు డు.... బాలునిజాడ తెలియక కుటుంబ సభ్యులు ఎవరికి తోచిన రీతిలో వారు వెతికినా ఫలితంగా దక్కలేదు శనివారం ఉ దయం మొహంతిపురంలో జరిగిన ఈ సంఘటన లో బాలుని పిన్నివిజయవాడ టు టౌన్ పోలీసులను ఆశ్రయించింది. సి ఐ ఎస్ కొండలరావు ఆదేశాలు మేరకు రంగంలో దిగిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అంతే.... కేవలం గంటల వ్యవధిలో బాలుని ఆచూకీ లభ్యం ఐయింది. ఈ సంఘటన లో సకాలంలో స్పందించి బాలునిజాడ తెలుసుకొన్న పోలీసులు కొత్తపేట స్టేషన్ కి తీసుకొచ్చారు. బాలుడ్ని సి ఐ కొండలరావు సమక్షంలో అతని పిన్ని కి అప్పగించారు. పోలీసులను ప్రజలు ప్రశంసిస్తున్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖామాత్యులు టి.జి భరత్ ను మర్యాదపూర్వకంగా కలిసి, అభినందిస్తున్న బీసీ సంఘ నాయకులు పెద్ది బోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు – **వార్తా ప్రభ, కర్నూల్**

# చిల్లకల్లుకు కారులో తరలిస్తున్న ఆరు కేసుల తెలంగాణ మద్యం సీజ్



**జగ్గయ్యపేట ఆగస్టు 24 (వార్తప్రభ)**తెలంగాణ రాష్ట్రంలోని కోదాడ పట్టణం నుండి జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామమునకు మారుతి సుజుకి సియాజ్ కారులో తరలిస్తున్న ఆరు కేసుల మద్యాన్ని అనగా 51.88 లీటర్ల పరిమాణం గల 288 బాటిల్లను స్వాధీనం చేసుకోవటం జరిగిందనిస్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎస్ మణికంఠ రెడ్డి తెలిపారు . కోదాడ పట్టణం నుండి చిల్లకల్లు గ్రామంకు ఈ మద్యాన్ని తరలిస్తున్న చిల్లకల్లు గ్రామానికి చెందిన మల్లెల అనిల్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి మద్యం ను విక్రయించుటకు మరియు ఫోన్ పే ద్వారా డబ్బులను పొందటానికి ఉపయోగిస్తున్నటువంటి ఒప్పో స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకోవటం జరిగిందని. ఈ కేసులో ఇతని వెనకాల ఇతర నిందితులు ఎవరైనా ఉన్నారా అనేది తదుపరి దర్యాప్తులో తేలుతుందని జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎస్ మణికంఠ రెడ్డి తెలిపారు.

# గండ్రాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో కృష్ణాష్టమి వేడుకలలు



**జగ్గయ్యపేట ఆగస్టు 24 (వార్తప్రభ)**మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గండ్రాయి మెయిన్ నందు శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించటమైనది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు మాట్లాడుతూ ద్వాపరయుగంలో కృష్ణ భగవాన్ చేసిన పనులు ప్రస్తుత సమాజంలో ఏవిధంగా ఉపయోగపడుతున్నాయో తెలియచేస్తూ, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు వాటి విశిష్టతను గురించి వివరించటమైనది. చిన్నారులచే కృష్ణుడు ,రాధ ,వేషధారణ చేయించటమైనది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారావు, దేవదానం, రమాదేవి,పద్మావాతమ్మ ముక్తేశ్వరావు గార్లు,ఆయా వెంకట్రావమ్మ పాల్గొన్నారు.

# దొంగతనాలు పై అవగాహన కల్పిస్తున్న చిల్లకల్లు ఎస్ఐ సూర్యశ్రీనివాస



**జగ్గయ్యపేట ఆగస్ట 24 (వార్తప్రభ)**మండలం చిల్లకల్లు పోలీస్ స్టేషన్ వరిధిలో గ్రామాలలో దొంగతనాలు పై అవగావాన కల్పిస్తాన్న చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చిలకల్లు పోలీస్ స్టేషన్ వరిధి గ్రామాల్లో జరుగుదొంగతనాలు జరుగుతున్నయి కావున మండల ప్రజలకు అవగాహన కల్పిన్నా వైకు ఏర్పాటు చేసి గ్రామాల్లో ప్రచారం నిర్వహిం చడం జరిగిందని.అలాగే కరపత్రాలు ఆటోకి మరియు గోడలకు అంటి చడం జరిగినదని. అనుమానమైన వ్యక్తులు కనిపించిన ఎడల పోలీస్ వారికి తెలియ పరచాలని ఎస్సై సూర్య శ్రీనివాస్ తెలియజేసారు.


In the Court of
The XIIth Addl. District Judge
At Vijayawada
I.A. No. 883/2023
In
O.S. No. 24/2023
Between :-
Kopparapu Ravindra ... Plaintiff
And
Bommareddy Jagadeeswara Reddy And Others ... Defendents
Respondent No. 2 :-
Bommareddy Jagadeeswara Reddy, S/o. Siva Satyanarayana Reddy, D.No. 21-10/2-257/2, FF-2, Kamakshi Towers, 2nd Lane, G.V.R. Nagar, Madhura Nagar, Vijayawada.

పై దావాలోని పిటిషన్‌లో మీరు రెస్పాండెంట్ 2గా వున్నారు. మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినా తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 06-09-2024నకు వాయిదా వున్నదని తెలియజేయటం జరిగింది. ఆ రోజు మీరు ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు నందు హాజరు అయ్యి మీరు గాని, మీ తరఫున న్యాయవాది గాని మీ తరఫు సంజాయిషీ తెలియ చేయగలరు. లేని పక్షంలో సదరు పిటిషన్‌ను కోర్టు వారు మీ పరోక్షంగా తీర్మానించడం జరుగునని తెలియచేయటం అయినది.

**వాయిదా తేది : 06-09-2024**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
P. Lakshmi Kanth
I. Vijaya Durga
Advocates
Bhavanipuram, Vijayawada-12
Cell No. 9985158290, 9292006073.
24-08-2024


# అమ్మ హితోక్తులు



నోటి వలన ప్రమాదము
అదుపు చేస్తే ప్రమోదము
నిలకడగా ఉన్న మాట
దాని ద్వారా గౌరవము
సున్నితమైనది హృదయము
చేయకూడదు కఠినము
కడిగివేస్తే మలినము
భగవంతునికి నిలయము
అక్కరలోన సాయము
అందించుటే న్యాయము
పగ వారైనా మనిషే!
ఆదుకొనుటే ధర్మము
తప్పకూడదు నియమము
చెప్పకూడదు అబద్ధము
దైనందిన జీవితాన
మరువ కూడదు ధ్యానము

**-గద్వాల సోమన్న**
9966414580

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణ నిమిత్తం ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ సి.ఐ సమీక్ష

■ హద్దు మీరి ప్రవర్తించితే తగిన గుణపాఠం చెప్పాల్సివస్తుందని హెచ్చరించిన ఈస్ట్ ట్రాఫిక్ సి.ఐ ఆకుల అశోక్ కుమార్...



**గుంటూరు ఆగష్టు 24 (వార్తాప్రభ ప్రతినిధి) :-** జిల్లా కేంద్రమైన గుంటూరు పట్టణములో గల ఆర్.టి.సి బస్టాండ్ ఏరియాలో రోజురోజుకి విపరీతంగా పెరిగిపోతున్న ట్రాఫిక్ ఎద్దడిపై ప్రత్యేక దృష్టి సారించిన గుంటూరు జిల్లా ఎస్పీ కె. సతీష్ కుమార్ ట్రాఫిక్ ని నియంత్రించే దిశగా పెక్కు విధులు నిర్వర్తించి ఉక్కుపాదం మోపాలని ఎస్పీ ఆజ్ఞప్తి మేరకు గుంటూరు అర్బన్ ట్రాఫిక్ డి.యస్.పి వి.వి నాయుడు సూచిన ప్రకారం సత్వరమే స్పందించిన ఈస్ట్ ట్రాఫిక్ సి.ఐ ఆఘమేఘాలపై ఆర్.టి.సి బస్టాండ్ ఏరియాలో నిత్యం వ్యాపార లావాదేవీలు మాదిరిగా నిర్వహించిస్తున్న ఆటో స్టాండ్ల నిర్వాహకులతో పాటు ఆటో రిక్షా డ్రైవర్స్ మరియు ఆటో రిక్షా యజమానులను ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి పిలిపించి ఆర్.టి.సి బస్టాండ్ వద్ద ప్రతిరోజు ఎదురౌతున్న ట్రాఫిక్ సమస్యలను గూర్చి చక్కటి అవగాహనతో కూడిన కార్యగోష్టిని నిర్వహించారు. ఈ సమావేశంలో ఈస్ట్ ట్రాఫిక్ సి.ఐ ఆకుల అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆటోలు రోడ్డుపై ఎక్కడ బడితే అక్కడ ఇష్టారాజ్యంగా గుంపులు గుంపులుగా బలాదూర్ గా నిలుపుదల చెయ్యరాదని, ఒక వరుస పద్ధతిలో క్రమం తప్పకుండా నిలుపుదల చేయడంతో పాటుగా ప్యాషన్ మల్టీ కలర్ బడాయికోరు డ్రస్సులు విడనాడి ఖాకీ యూనిఫారంతో కూడిన మీ వృత్తిని విధిగా కొనసాగించాలని కోరారు. ఆటోలు అద్దెకు ఇచ్చేవారు , ఆటో రిక్షా నడుపువారు మీ ఆటోకు సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికెట్స్‌తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా కల్గి ఉండాలని , డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మొండిగా డ్రైవింగ్ చేస్తే చట్ట రీత్యా నేరమౌతుందని తెలిపారు . మీ మీ కుటుంబ జీవన భృతిలో భాగంగా కష్టించే విధి నిర్వహణలో అభిరుచులు వెన్నునన్నను ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి డ్రైవింగ్ చెయ్యరాదని సూచించారు. ట్రాఫిక్ పోలీసుల విన్నపాన్ని పరిగణలోకి తీసుకొని ట్రాఫిక్ పోలీస్ వారికి ఎల్లకాలం సహకరించి సవినయంగా మర్యాద పూర్వకంగా మెదిలి మీ మీ నడవడిని కొనసాగించాలని పూసగుచ్చినట్లు ఆటో డ్రైవర్స్ కు దిశా నిర్దేశం చేశారు. ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కార సమీక్ష సమావేశాన్ని తమ కళ్ళారా చూసిన రవాణా దారులు ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించే విధులయందు ఎలాంటి రికమండేషన్లకు తావివ్వకుండా నిర్మొహమాటంగా నిర్భయంగా నిక్కచ్చిగా ముక్కుసూటి విధులు నిర్వర్తించి ప్రజా సుఖ రావాణాను సజావుగా సాగేందుకు దోహదపడే దుమ్మున్న అధికారి ముచ్చటగా మూడోసారి ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి రావటం చాలా సంతోషంగా ఉందని అభినందించు చున్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి చెందిన పలువురు ఎస్సైలుతో పాటు ఏ.ఎస్సైలు మరియు హెడ్ కానిస్టేబుల్స్ , సిబ్బంది పాల్గొన్నారు.

# పి ఎస్ ఆర్ సి ఎమ్ ఆర్ కళాశాల్లో ప్రశ్నావల్లి - రాష్ట్రా స్ధాయి బిజినెస్ క్విజ్



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల(అటానమస్)లో యం.బి.ఏ విభాగం వారు నిర్వహించిన "ప్రశ్నావల్లి" ఒక రాష్ట్ర స్థాయి బిజినెస్ క్విజ్, శనివారం విజయవంతంగాముగిసింది. ఈ కార్యక్రమాన్ని మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం నిర్వహించింది, ఇది వ్యాపార జ్ఞానాన్ని పెంపొందించడానికి మరియు విద్యార్థులకు అద్భుతమైన అవకాశాన్ని అందించడానికి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిస్టర్ నరేందర్ కుమార్ సరణం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అపెక్స్ సొల్యూషన్స్ లిమిటెడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ మరియు,ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.కె. వైద్యనాధన్ ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు చలవాది మల్లికార్జున రావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.పతంజలి శాస్త్రి, డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ విజయ దుర్గ ప్రసాద్ మరియు యం.బి.ఏ అధ్యాపకులు వివిధ కాళాశాలవిద్యార్థులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా నరేందర్ కుమార్ మాట్లాడుతూ ఈ బిజినెస్ క్విజ్ విద్యార్థుల వ్యాపార నైపుణ్యాలను మరియు సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ఒక మంచి వేదిక అందించింది. వివిధ విద్యాసంస్థల నుండి వచ్చినప్రతిభావంతమైన విద్యార్థులు తమ జ్ఞానాన్ని ప్రదర్శించటానికి మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి ఈకార్యక్రమం మంచి అవకాశంగా నిలిచింది. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల వృత్తి శ్రేయస్సును పెంపొందించడంలో,వ్యాపార ప్రపంచంలో సరైన మార్గదర్శకత్వాన్ని అందించడంలో సహాయపడతాయి వారు తెలియజేశారు. మరియు ఈ కార్యక్రమంలో భాగంగ జరిగిన బిజినెస్ క్విజ్లో విజేతలకు 30,000/- రూపాయల నగదుబహుమతి, రన్నర్స్కు 15,000/- రూపాయల నగదు బహుమతి మరియు ప్రేక్షకులకు 5,000/- రూపాయల నగదుబహుమతి ప్రదానం చేయబడింది. ఈ బహుమతులు విజేతల మరియు రన్నర్స్ యొక్క కఠోరమైన శ్రమకు మరియుప్రతిభకు గుర్తింపుగా అందించబడ్డాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, చిట్టా అమర్ సుధీర్ , జాయింట్ సెక్రటరీ, గ్రంథి పవన్ కుమార్ , ట్రెసెరర్ శ్రీ కాజా రాఘవయ్య తదితరలు పాల్గొన్నారు.

# తెర మరుగైన కాపుల చరిత్ర వెలికి తీసే ప్రయత్నం అభినందనీయం

**-కాపు జ్యోతి మాసపత్రిక ఆవిష్కరణ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్**



**విజయవాడ, ఆగస్టు 24:(వార్తా ప్రభ ప్రతినిధి)**చేయి చేయి కలుపు చేజారదు గెలుపు అన్న వంగవీటి మోహన రంగా నినాదాన్ని గత ఎన్నికల్లో కాపులందరు కలిసి నిరూపించారని సినిమాటోగ్రఫీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కృష్ణ జ్యోతి యాజమాన్యం ఆధ్వర్యంలో మొదలైన కాపు జ్యోతి మాస పత్రికను శనివారం విజయవాడ విమానాశ్రయంలో ఆయన ఆవిష్కరించి విడుదల చేశారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన సంచికను పరిశీలించి పుస్తకం చాలా చక్కగా ఉందని నేటి చట్టసభల్లో ఉన్న కాపుల గురించి చక్కగా వివరించారని అన్నారు. వెయ్యిళ్లకు పైగా అద్వితీయ చరిత్ర కలిగిన కాపు జాతి గొప్పతనాన్ని నేటి సమాజానికి చాటి చెప్పాలన్న దృఢ సంకల్పంతో జర్నలిజంలో 30 ఏళ్లుగా ఉంటూ 21 ఏళ్లు గా కృష్ణ జ్యోతి పత్రికను ఎడిటర్ ఇన్ చీఫ్ హోదాలో నడుపుతూ నేడు కాపుల ఐక్యత కోసం కాపు జ్యోతి అనే మాస పత్రికను మన ముందుకు తీసుకువచ్చిన మత్తి శ్రీకాంత్ కృషి అద్వితీయమని అన్నారు. నిత్యం చరిత్రను అన్వేషిస్తూ లోతైన విశ్లేషణతో యువతను ఆలోచింపజేస్తూ జాతి గౌరవాన్ని పెంపొందించాలని పతాక స్థాయిలో ఖండంతరాలు దాటిన కాపుల కీర్తి పతాకం రెపరెపలాడాలనే సంకల్పంతో చేసే ప్రయత్నం అద్భుతమని ఆయన కొనియాడారు. కాపు ఐక్యత, రాజ్యాధికారం కోసం అందరూ సహకరించాలని కోరారు. ఒకప్పుడు కింగ్ మేకర్లుగా ఉన్న కాపులు ఇప్పుడు రాజ్యాధికారం కోసం పరుగులు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో 25 శాతం ఉన్న కాపులు రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారు. జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాజ్యాధికారం వైపుగా కాపు సామాజిక వర్గం వెళ్తోంది. వ్యక్తిగతంగా మంచివాడు, అవినీతి ముద్ర లేకపోవడం, తాను సంపాదించింది కూడా నలుగురికీ పెడతాడు అనే అభిప్రాయం పవన్ కళ్యాణ్ మీద కాపుల్లో బలంగా ఉంది. స్వతహాగా ఆయన కులముద్రను ఇష్టపడకపోయినప్పటికీ వంగవీటి మోహన రంగా తరువాత రాజకీయాల్లో కాపు జాతికి దొరికిన ఆణిముత్యం పవన్ కళ్యాణ్ అని అన్నారు. మరుగున పడిపోయిన చరిత్రలో కాపు మహనీయుల గురించి సోదించి నేటి కాపు జాతికి ఆ మహనీయుల ఖ్యాతిని తెలిపేలా రచనలు యదార్థమైనవిగా ఉండాలని అన్నారు. మాస పత్రిక విడుదల సందర్భంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేటెడ్ ఎడిటర్ బేతు రామ్మోహన్ రావు , న్యూస్ ఎడిటర్ తోట క్రాంత్ కుమార్, బ్యూరో ఇంచార్జ్ అల్లాడ రామాంజనేయులు, మేనేజర్ కొండపల్లి అయ్యప్ప కుమార్, కాపు ప్రముఖులు డా:కమ్ముల శేషు కుమార్, ఉమ్మడిశెట్టి కృష్ణమూర్తి, ముత్తా పద్మనాభం, పయ్యావుల రాము, చింతల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# నామినేటెడ్ పదవి రేసులో మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు, ఆగస్టు 24, (వార్తా ప్రభ ప్రతినిధి)** : అట్లూరు మండలంలోని వేములూరు గ్రామానికి చెందిన బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు. సూర్యనారాయణ రెడ్డి నామినేట్ పదవి రేసులో ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతూ అనేక విశిష్ట సేవలు అందించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. తెలుగుదేశం పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో దిశా నిర్దేశం చేస్తూ ఉండేవారని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు. పార్టీకి వెన్నంటే ఉండడమే కాకుండా బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారు. అట్లూరు మండలంలో నేకాకుండా బద్వేల్ పట్టణంలో వివిధ వార్డుల్లో టిడిపి కేడర్ ను విస్తృతపరచడంలో సూర్యనారాయణ రెడ్డి దిట్టగా పేరు ఉంది. ప్రత్యర్థిపార్టీ నాయకుల ప్రలోభాలకు గురిచేసిన వాటిని ఏమాత్రం లెక్కచేయని సూర్యనారాయణ రెడ్డి టిడిపికి అంకితభావంతో చిత్తశుద్ధితో సేవలు అందించారని ఆ పార్టీ వర్గీయులు చెబుతున్నారు. ఇలా ఏళ్ల తరబడి తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన సూర్యనారాయణ రెడ్డి నామినేట్ పదవికి అన్ని విధాల అర్హత సాధించుకున్నారని పలువురు టిడిపి నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# కార్గిల్ యుద్ధ వీరుడును ఘనంగా సన్మానించిన భుజబలపట్నం పంచాయతీ.



**కైకలూరు ఆగస్టు 24 (వార్తా ప్రభ)** స్థానిక మండల పరిధిలోని భుజభలపట్నం సచివాలయంలో కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న జంగం డేవిడ్ రాజు ను ఘనంగా సన్మానించిన సర్పంచ్ గురజాల రామతులసి, వేణు. వైస్ ప్రెసిడెంట్ జంగం మోషే, అనంతరం టిడిపి నాయకులు జక్కుల విజయ్ కుమార్, మాజీ సైనికుడు సదర్ల యిర్మీయా ను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదునూరి సీతారామరాజు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ తులసి మాట్లాడుతూ దేశ రక్షణకి మా గ్రామం నుండి జంగం డేవిడ్ వెళ్లడం యుద్ధంలో పాల్గొనడం మాకు చాలా గర్వకారణంగా ఉంది అన్నారు. గ్రామ పెద్దలు ముదునూరి సీతారామరాజు మాట్లాడుతూ దేశ రక్షణలో పనిచేసే ప్రతి సైనికులకు మనం రుణపడి ఉంటామని దేశ సరిహద్దుల్లో సైనికులు చేసే త్యాగానికి అభినందనలు వారిని కన్నా తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశానికి వెన్నుముక జవాన్ కిసాన్ వీరిద్దరికి మన దేశ ప్రజలు గౌరవ వందనం తెలిపి వారి పట్ల గౌరవంగా నడుచుకోవాలని వారి త్యాగానికి వెలగట్లేమని అన్నారు. డేవిడ్ మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో సైనికులు చేసే త్యాగం మరువలేనిది దేశం కోసం పోరాటం చేసేందుకు నాకు నా తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సహం గురువులు అందించిన విద్య దేవుడు ఇచ్చిన ఆశీర్వాదాలు ఉన్నాయని అన్నారు. ఇంత భారీగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సర్పంచ్ పాలకవర్గ సభ్యులకు సచివాలయం సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ జైహింద్ జై భారత్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సదర్ల సూరిబాబు, మానికొండ రాజారావు, గ్రామ పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 26 నుంచి జాతీయ క్రీడాదినోత్సవ ప్రత్యేక పోటీలు

**- క్రీడాంశాలతో పాటు క్విజ్, వ్యాసరచన తదితర విభాగాల్లోనూ పోటీలు - జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ఏ అజీజ్**

**విజయవాడ, ఆగస్టు 24:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 29వ తేదీన మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా నిర్వహించే జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు క్రీడలతో పాటు క్విజ్, వాసరచన తదతర అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ఏ అజీజ్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారమిక్కడ ఓ ప్రకటన విడుదల చేశారు. పోటీలను పాఠశాలలు, కళాశాలలతో పాటు జిల్లాస్థాయిలో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వాక్/రేస్, వాలీబాల్, హాకీ, మినీ ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, చెస్, బాక్సింగ్, జూడో, వెయిట్ లిఫ్టింగ్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేయడంతో పాటు వివిధ వేదికలపై ప్రతిభచూపిన క్రీడాకారులను ఐజీఎం స్టేడియంలో జరిగే కార్యక్రమంలో సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోటీల్లో పాల్గొనేందుకు అర్హతలు, ఇతర వివరాలకు 9494481669 ఫోన్ నంబర్‌లో సంప్రదించొచ్చని ఎస్ఏ అజీజ్ తెలిపారు.

# తిరుపతిలో దారుణం

**తిరుపతి, ఆగస్టు 24, (వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుపతిలో దారుణం వెలుగుచూసింది. నగరంలోని ఓ పాఠశాలలో బాలికపై వ్యక్తి అత్యాచారానికి పాల్పడగా ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ఓ ప్రభుత్వ బాలికల వసతి, పరిశీలన గృహంలో ఉంటున్న బాలిక (14) తొమ్మిదో తరగతి చదువుతోంది. సత్యవేడు మండలం కన్నవరానికి చెందిన రుషి బుధవారం మధ్యాహ్నం భోజన విరామం సమయంలో పాఠశాలలో ప్రవేశించి ఆమెపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఒంటిపై గాయాలతో ఉన్న బాలికను గుర్తించిన తోటి విద్యార్థులు, సిబ్బంది ప్రశ్నించగా ఆమె జరిగిన విషయం చెప్పింది. అనంతరం బాధితురాలి ఫిర్యాదు మేరకు తిరుపతి వెస్ట్ పోలీసులు శుక్రవారం నిందితునిపై కేసు నమోదు చేశారు. కాగా, హాస్టల్‌కు సరుకులు సరఫరా చేసే నిందితుడు బాలికతో పరిచయం ఏర్పరుచుకుని అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే, ఈ ఘటన బుధవారమే జరిగినా వసతి గృహం అధికారులు గోప్యంగా ఉంచడంతో ఆలస్యంగా వెలుగుచూసింది. దీనిపై పలు అనుమానాలు వ్యక్తమవుతుండగా.. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. అటు, శ్రీకాళహస్తిలో మరో ఘోరం జరిగింది. మైనర్‌పై నలుగురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాలిక గర్భం దాల్చడంతో అసలు విషయం వెలుగుచూసింది. పోలీసులు, బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. బహదూర్‌పేటకు చెందిన బాలిక చిన్నతనంలోనే తన తల్లిదండ్రులను కోల్పోగా అమ్మమ్మ సంరక్షణలో ఉంటూ చదువుకుంటోంది. ఈ క్రమంలో నలుగురు యువకులు ఆమెకు మాయమాటలు చెప్పి.. పలుమార్లు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తామని బెదిరించడంతో బాలిక మిన్నకుండిపోయింది. అయితే, ఇటీవల అత్యాచార విషయం వెలుగులోకి రావడంతో గ్రామ పెద్దలు పంచాయతీ పెట్టి నిందితులను మందలించి వదిలేశారు.

## మెగాస్టార్ ఇంటర్వ్యూ చేసిన అభిమాన హీరో!




మెగాస్టార్ చిరంజీవిని అభిమానించని వారు ఎవరుంటారు. కోట్లాది మంది హృదయాల్లో గొప్ప స్టార్ అతను. నటుడిగా , సమాజ సేవకుడిగా చిరంజీవి ప్రయాణం చిరస్మరణీయం. ఇప్పటికీ చిత్ర పరిశ్రమకు తాను అందించాల్సిన సేవల్ని అందిస్తూనే ఉన్నారు. నటుడిగా ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు. మరి అలాంటి మెగాస్టార్ మెచ్చిన హీరో ఎవరు? అలాంటి హీరోని చిరంజీవి ఇంటర్వ్యూ కూడా చేసారా? అంటే అవుననే తెలుస్తోంది. ఆయన ఎవరో కాదు. నట భూషణ్ శోభన్ బాబు. ఆంధ్రా అందగాడిగా తెలుగు చిత్ర పరిశ్రమకు శోభన్ అందించిన సేవల గురించి చెప్పాల్సిన పనిలేదు. అలాంటి లెజెండరీ నటుడికి చిరంజీవి వీరాభిమాని. అప్పట్లో చిరంజీవి ఆయన్ని ఓ ప్రత్యేక ఇంటర్వ్యూ కూడా చేసినట్లు తెలుస్తోంది. చిరంజీవి అడిగిన ఎన్నో ప్రశ్నలకు శోభన్ బాబు తనదైన శైలిలో సమాధానాలు చెప్పారు. గర్వం మనిషికి ఎందుకొస్తుంది అంటే? దానికి శోభన్ బాబు పడిపోవడానికని బధులిచ్చారు. అసూయ ద్వేషం, పగ-ప్రతీకారం లాంటి శత్రువులను ముందు జయిస్తే బాహ్య శత్రువులను జయించొచ్చు అన్నారు. కోపం వచ్చినప్పుడు ఏం చేస్తారు? అంటే... ఎవరో ఒకరిపై ఒక నిమిషం గొంతు చించుకుని అరిచేస్తా అన్నారు. అయితే ఆ కోపం ఆరు నెలలకు ఒకసారి మాత్రమే వస్తుందని..అస్తమాను రాదన్నారు. అలాగే నవ్వితే అంతా నవ్వుతారు...ఏడిస్తే మాత్రం ఒక్కడే ఏడాల్సి ఉంటుందన్నారు. సినిమా అంటే రంగుల మాయా ప్రపంచం. నమ్మక ద్రోహం గురించి ఏమంటారు? నమ్మడం మన తప్పై తే ద్రోహం చేయడం అవతలి వారి ధర్మం. డబ్బు మనిషి జీవితానికి కచ్చితంగా అవసరం. ఎంత ఉంటే అంత మంచిది. అందుకే డబ్బును జాగ్రత్త పరుచుకోవాలని చెబుతా అంటూ ఇలా చిరంజీవి అడిగిన

## పట్టు చీరలో పరిమళించిన సన్నీలియోన్!



సౌత్ లో ఎంట్రీ ఇచ్చి న నాటి నుంచి సన్ని లియోన్ లో ఎన్నో మార్పులొచ్చాయి. మునుపటిలా గ్లామర్ ట్రీట్ కి అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అలాగని పూర్తిగా దూరమవ్వడం లేదు. అవసరం మేర ఆ ర కమైన దుస్తుల్లో మెరుస్తుంది. కానీ వీలైనంత వరకూ తనలో ట్రెడీషనల్ భామనే ఎక్కువగా హైలైట్ చేస్తోంది. అమ్మడు తెలివిగా సౌత్ ఆడియన్స్ పల్స్ పట్టుకుని ముందుకెళ్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళం, కన్నడలో కొన్ని సినిమాలు చేసిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ తో పాటు సౌత్ లోనే సైమల్టేనియస్ గా పనిచేస్తోంది. అక్కడకెళ్తే అక్కడ కల్చర్ కి తగ్గట్టు...ఇక్కడ కొస్తే సౌత్ కి తగ్గట్టు నడుచుకుంటుంది. విదేశీ నుంచి దిగుమతి అయినా స్వదేశీ భామలా చాలా విషయాలు తక్కువ సమయంలోనే అమ్మడు అవపోశాన పట్టేసింది. తాజాగా అమ్మడు వెడ్డింగ్ వోవ్స్ కవర్ పేజిపై మెరిసిన వైనానికి స్టన్ అవ్వాల్సిందే. అమ్మడు సంప్రదాయ పట్టు చీరలో పరిమళించిన తీరు చూస్తే ఆవిడి సన్నినా? అన్న సందేహం రాక మానదు. అంత అందంగా చీరందంలో తళుకులీనింది. మెరూన్ కలర్ లో ఉన్న పట్టు చీరపై మ్యాచింగ్ రవిక ధరించింది. మెడలో అందమైన ముత్యాల హారం వేసుకుంది. దీంతో నెక్ మరింత అందంగా హైలైట్ అవుతుంది. ఇక తలంతా దగ్గరకు ముడేసి కొప్పును గులీబాలు, మల్లెపూలతో అలంకరించింది. అలా సోపా పై పరిమళింది తన మార్క్ లుక్స్ వదిలే ఎలా ఉంటుందో చెప్పాల్సిన పనేముంది. కుర్రాళ్ల గుండె ఝల్లుమనడం ఖాయం. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. సన్నీలియోన్ ట్రాన్సపర్మేషన్ చూసి అంతా స్టన్ అవుతున్నారు. ఎవరి స్టైల్లో వారు అభిమానం చాటుతున్నారు.

## కత్తి దూసిన కాంతార స్టార్ ఏ రేంజ్ లో అంటే!



కన్నడ నటుడు రిషబ్ శెట్టి ఇటీవలే జాతీయ ఉత్తమ నటుడిగా ఎంపికైన సంగతి తెలిసిందే. ఈ గుర్తింపు నటుడిగా రిషబ్ శెట్టి పై మరింత బాధ్యత పెంచింది. కాంతార నటన మెచ్చి తెచ్చిన అవార్డు ఇది. ఆసినిమాకి ప్రీక్వెల్ కాంతార-2 చేస్తోన్న సమయంలో ఉత్తమ నటుడి ఎంపిక అన్నది? ఎంతో బరువైన బాధ్యత. ప్రస్తుతం ఆ సినిమా పనుల్లోనే రిషబ్ శెట్టి బిజీగా ఉన్నాడు. ఇప్పటికే స్క్రిప్ట్ సిద్దం చేసుకుని రెడీగా ఉన్నాడు.బెంగుళూరు ఔటర్ లో కొన్ని భారీ సెట్లు నిర్మిస్తున్నారు. అతి త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా రిషబ్ శెట్టి న్యూలుక్ ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది.

# చిరు వ్యాపారుల డబ్బాలను కూల్చిన దుండిగల్ మున్సిపల్ అధికారులు

- పేదల డబ్బాలను కూల్చడం న్యాయమా?
- పేదల డబ్బాలను కూల్చడం న్యాయమే అయితే పల్లవి స్కూల్ ముందర రోడ్డుపై ఉన్న కంటైనర్ డబ్బా సంగతి ఏమిటి....?
- తమకు న్యాయం చేయాలంటున్న బాధితులు



మీడియాతో తమ గోడును వెల్లబోసుకుంటున్న బాధితులు




పేదల డబ్బాలను కూల్చిన మున్సిపల్ అధికారులు



**దుండిగల్ ఆగస్టు 24 (వార్తాప్రభ)** దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా ఉంది దుండిగల్ మున్సిపల్ అధికారుల వ్యవహారం ఎప్పుడో రెండు సంవత్సరాల క్రితం ఖాళీ స్థలంలో పేదలు వేసుకున్న డబ్బాలను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చి వెళ్లారు మున్సిపల్ అధికారులు. విషయానికొస్తే దుండిగల్ మున్సిపల్ పరిధిలోని మల్లంపేట్ పల్లవి స్కూల్ ముందర ఉన్నటువంటి ఖాళీ స్థలంలో రెండు సంవత్సరాల క్రితం కొందరు పేదవాళ్లు డబ్బాలు వేసుకొని చిరు వ్యాపారం కొనసాగిస్తున్నారు. తమకు ఎలాంటి ఆధారం లేకపోవడంతో తాము వేసుకున్న డబ్బాలలో తమకున్న దాంట్లో చిన్న పెట్టుబడి పెట్టి వ్యాపారాలు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. అయితే వారు ఊహించని విధంగా శు క్రవారం తెల్లవారుజామునే దాదాపు 7 గంటల సమయంలో మున్సిపల్ అధికారులు



పల్లవి స్కూల్ ముందర రోడ్డుపైనే కంటైనర్ డబ్బా

వచ్చి వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పేదలు వేసుకున్న డబ్బాలను నిమిషాల వ్యవధిలో కూల్చివేశారు. తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సామాన్లు ఉండగానే డబ్బాలను ఎలా కూల్చివేస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. తాము వేసుకున్న డబ్బాల ముందర ఉన్నటువంటి పల్లవి స్కూల్ యాజమాన్యమే ఇదంతా చేయిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. అయితే పల్లవి స్కూల్ ముందర ఉన్నటువంటి కంటైనర్ డబ్బా రోడ్డుపైనే ఉందని దానిని వదిలేసి రోడ్డుకి దూరంగా ఉన్నటువంటి మా డబ్బాలను ఎందుకు తొలగించారని వాపోయారు, అలాగే మధ్యాహ్నం వేళలో స్కూలు ముందర భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుందని అందులో చదువుతున్న పిల్లలకు ఎలాంటి సేఫ్టీ లేదని, స్కూల్ ముందర నుండి వాహనాలు ఎంతో వేగంగా వెళుతున్నప్పటికీ అక్కడ స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులని అన్నారు. ఏదేమైనా అధికారులు ఇలాంటి వాటిపైన దృష్టి పెట్టకుండా పేదల డబ్బాలను కూల్చడం ఎంతవరకు సమంజసం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# బీరిశెట్టి గూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### - వి డి సి ఛైర్మెన్ జెట్టి ఆజాద్ చంద్రశేఖర్



**దంతాలపల్లి,ఆగస్టు 24 (వార్తా ప్రభ)** గ్రామ అభివృద్ధిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 680 ఫోటో గుర్తింపు కార్డులో సవరణ చేయడంలో ఏకైక గ్రామం బీరిశెట్టి గూడెం గ్రామం అని విడిసి చైర్మన్ హైకోర్టు న్యాయవాది జెట్టి ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు.స్వగృహం లో ఏర్పాటు చేసిన తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సన్మాన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఫోటో గుర్తింపు ఆధార్ కార్డు, రేషన్ కార్డుల తప్పుల సవరణ ,గ్యాస్,కరెంటు బిల్లుతో ఇంటి నెంబర్లు గుర్తింపు కార్డులను పూర్తి అడ్రస్ ఒకే విధంగా ఏకీకృతము చెయ్యడం అదే విధంగా చిరునామాలు సరలీకృతం చేసే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలో ఇంటి నెంబర్ ప్రకారం ఉండే విధంగా విడిసి కృషి చేసిందని ఈ సందర్భంగా దంతాలపల్లి తహసిల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ శ్రీలత మరియు ఆర్ ఐ నజీముద్దీన్ రెవెన్యూ సిబ్బంది చాలా సహకరించారని అందువల్ల ఈరోజు వారిని ఘనంగా సన్మానించారు. దీనివల్ల మా గ్రామంలో 50% ఓటర్ గుర్తింపు సవరణ జరిగిందని తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ఓటర్ గుర్తింపు కార్డు ఇబ్బందులు లేకుండా సవరించామని అన్నారు. ఉన్న ఊరును కన్న తల్లిగా భావించే బీరిశెట్టిగూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా యొక్క లక్ష్యమని అన్నారు. గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మంచి పేరు తేవడం కోసం కృషి చేస్తున్నామని అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలు కూడా ఆ దిశగా అడుగులు వేయాలన్నారు.ఈ ప్రయత్నం అన్ని గ్రామాలలో సఫలం కావాలని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మల్లి కార్జున్,కారొబార్ లింగన్న,ఆలేటి రవి,సూర బోయిన వెంకన్న,లింగన్న,ఉమ్మగాని శ్రీనివాస్,మిడతపల్లి సురేందర్,రవికుమార్,నాగన్న,జగన్,వీరాచారి,లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ బస్సులు...

**కరీంనగర్, ఆగస్టు 24, (వార్తా ప్రభ)**మన దేశంలో పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగం అధికంగా ఉండడంతో దేశ రాజధాని ఢిల్లీలో ఎలక్ట్రిక్ సీఎన్జీ వాహనాల వినియోగం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో దేశంలోని పలు రాష్ట్రాలలో పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగాలు తగ్గించి ఎలక్ట్రిక్ ,సిఎన్జి వాహనాలను వాడాలని నిర్ణయించింది కేంద్రం. ఇందులో భాగంగానే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగేందుకు ఎన్నో ప్రచారాలు కూడా నిర్వహించారు. అందుకే ఎలక్ట్రిక్ వాహనాలపై సబ్సిడీ కూడా ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం.అయితే ప్రస్తుతం ఉన్న కాలంలో ఎక్కడ చూసినా పొల్యూషన్ ప్రాబ్లం మనం చూస్తూనే ఉన్నాం. అయితే తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇటీవల కాలంలో టు అండ్ ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగిందనే చెప్పుకోవచ్చు. అయితే సామాన్య ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాల వాడడం కాకుండా టిఎస్ఆర్టిసి కూడా పర్యావరణ పరిరక్షించేందుకు పాలు పంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ సంస్థ ఎలక్ట్రిక్ వాహన వినియోగాలకు రూపం దాల్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాజధాని అయినటువంటి హైదరాబాదులో సిటీ అంతట ఎలక్ట్రిక్ బస్సుల వినియోగాలు ప్రారంభించారు.కానీ ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర మంతటా అన్ని జిల్లాలలో ఆర్టీసీ లో ఎలక్ట్రిక్ బస్సులను నడిపేందుకు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద బస్ స్టాండ్ అయినటువంటి కరీంనగర్ జిల్లాని ఎంచుకున్నారు. అయితే మొదటగా కరీంనగర్ రీజియన్ భాగంగా 70 బస్సులను నడిపేందుకు ఆర్టీసీ సంస్థ నిర్ణయించింది. ఈ 70 ఎలక్ట్రిక్ బస్సులన్నీ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని సిరిసిల్ల, జగిత్యాల్, కామారెడ్డి, మంతిని, గోదావరిఖని వైపు ప్రయాణించనున్నట్లు అధికారులు తెలిపారు.కరీంనగర్ కేంద్రంలోని డిపోలో 70 బస్సులు అన్నింటిని అధికారుల పర్యవేక్షణలో జేబీఎం కంపెనీ టెక్నీషియన్స్ ఎలాంటి సాంకేతికత లోపాలు తలెత్తకుండా ఎలక్ట్రిక్ బస్సులను ట్రయల్ రన్ డిపోలో నిర్వహిస్తున్నారు.

# కుమారుడితో పాటు హనుమాన్ ఆలయం.. రోజు రోజుకీ పెరుగుతున్న విగ్రహం..

### తండ్రి కొడుకుల మధ్య వివాదాలు దర్శనంతోనే తొలగిపోతాయని నమ్మకం




ఈ దేవాలయాల్లో కొన్నింటిలో బజరంగబలి విగ్రహం కూర్చుని, కొన్ని చోట్ల దణ్ణం పెడుతున్నట్లు లేదా చాలా ఎత్తైన విగ్రహాలు ఉన్నాయి. ఈ దేవాలయాలన్నింటిలో హనుమంతుని విగ్రహం మాత్రమే భక్తులతో పూజలను అందుకుంటుంది. అయితే మన దేశంలో ఒక ఆలయంలో హనుమంతుడితో పాటు అతని కుమారుడు కలిసి పూజలు అందుకుంటున్నాడు. ఈ హనుమాన్ దేవాలయంలో భజరంగభలి తన కుమారుడు మకరధ్వజతో కలిసి ఉన్నాడు. కుమారుడితో పాటు హనుమాన్ ఆలయం.. రోజు రోజుకీ పెరుగుతున్న విగ్రహం.. తండ్రి కొడుకుల మధ్య వివాదాలు దర్శనంతోనే తొలగిపోతాయని నమ్మకం. ప్రపంచవ్యాప్తంగా రామ భక్త హనుమాన్ భక్తులు అనేక మంది ఉన్నారు. ఇక దేశంలో ఆ సేతు హిమాచలం హనుమంతుడి అనేక అద్భుత ఆలయాలు ఉన్నాయి. అన్ని దేవాలయాలు కూడా వాటి సొంత ప్రత్యేక లక్షణాలు కలిగి ఉంటాయి. ఈ దేవాలయాల్లో కొన్నింటిలో బజరంగబలి విగ్రహం కూర్చుని, కొన్ని చోట్ల దణ్ణం పెడుతున్నట్లు లేదా చాలా ఎత్తైన విగ్రహాలు ఉన్నాయి. ఈ దేవాలయాలన్నింటిలో హనుమంతుని విగ్రహం మాత్రమే భక్తులతో పూజలను అందుకుంటుంది. అయితే మన దేశంలో ఒక ఆలయంలో హనుమంతుడితో పాటు అతని కుమారుడు కలిసి పూజలు అందుకుంటున్నాడు. ఈ హనుమాన్ దేవాలయంలో భజరంగభలి తన కుమారుడు మకరధ్వజతో కలిసి ఉన్నాడు. ఎక్కడ ఉందంటే : గుజరాత్‌లోని ద్వారకకు నాలుగు మైళ్ల దూరంలో బెట్ ద్వారకా హనుమాన్ దండి ఆలయం ఉంది. ఈ ఆలయ చరిత్ర సుమారు 500 సంవత్సరాల నాటిదని చెబుతారు. హనుమంతుడు తన కుమారుడిని మొదటిసారిగా కలిసిన ప్రదేశం ఇదే అని నమ్ముతారు. ఈ ప్రదేశంలో హనుమంతుడు విగ్రహంతో పాటు ఆయన కుమారుడు మకరధ్వజుడి విగ్రహం కూడా ప్రతిష్ఠించబడి ఉంది. హనుమంతుడికి మకరధ్వజం ఎలా వచ్చింది? హనుమంతుడు ఆ జన్మ బ్రహ్మచారి. అయితే అతనికి ఒక కొడుకు కూడా ఉన్నాడని పురాణాలలో పేర్కొన్నారు. పాతాళంలో మైరావణుడి దగ్గర ఉన్న శ్రీరాముడు, లక్ష్మణులను రక్షించడానికి వెళ్ళినప్పుడు మాత్రమే బజరంగబలికి తన కొడుకు గురించి తెలుసింది. అక్కడ హనుమంతుడు తన కొడుకుతో భీకర యుద్ధం చేశాడు. తన కుమారుడిని ఓడించి రామ లక్ష్మణులను పాతాళంలోని మైరావణ చెర నుంచి విడిపించాడు. అప్పుడే తనకు ఒక కొడుకు కూడా ఉన్నాడని తెలిసింది. అతని పేరు మకరధ్వజుడు అని అతేలిసింది. పెరుగుతున్న మకరధ్వజుడు విగ్రహం : ఈ ఆలయంలో హనుమంతుడి విగ్రహంతో పాటు మకరధ్వజ విగ్రహం కూడా ప్రతిష్ఠించబడి ఉంది. ఆలయంలోకి ప్రవేశించిన వెంటనే హనుమంతుడి విగ్రహంతో పాటు మకరధ్వజుడి విగ్రహం ప్రతిష్ఠించబడింది. ఈ రెండు విగ్రహాలు చాలా సంతోషకరమైన భంగిమలో ఉన్నాయి. ఈ విగ్రహాల ప్రత్యేకత ఏమిటంటే తండ్రి తనయుల చేతుల్లో ఎటువంటి ఆయుధాలు లేవు. అంతేకాదు ఇక్కడ మకరధ్వజుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించినప్పుడు.. అతని తండ్రి బజరంగబలి విగ్రహం కంటే చాలా చిన్నదని స్థానికులు చెబుతారు. అయితే ఇప్పుడు ఆ విగ్రహం బజరంగబలితో సమానంగా పెరిగింది. దర్శనంతోనే తండ్రీ కొడుకుల మధ్య గొడవలు ముగుస్తాయి : ఈ ఆలయానికి సంబంధించి ఒక నమ్మకం కూడా ఉంది. తండ్రీకొడుకుల మధ్య ఏదో ఒక విషయంలో వివాదాలు లేదా అభిప్రాయ భేదాలు ఉంటే అలాంటి వారు ఈ ఆలయాన్ని సందర్శిస్తే వారి మధ్య కొనసాగుతున్న విభేదాలు సమసిపోతాయని నమ్మకం. అంతేకాదు హనుమంతుడు, మకరధ్వజులు తండ్రీ కొడుకుల మధ్య ఆప్యాయత, సామరస్యాన్ని సృష్టిస్తుంది. మకరధ్వజుడు ఎలా జన్మించాడంటే..? హిందూ మత గ్రంధాల ప్రకారం హనుమంతుడు సీతాదేవి జాడను వెతుకుతూ లంకకు చేరుకుని మేఘనాదుని పట్టుకున్నప్పుడు.. హనుమంతుడిన్ని రావణుడి ఆస్థానంలో హాజరుపరిచారు. అప్పుడు రావణుడు .. హనుమాన్ తోకకు నిప్పు పెట్టమని ఆజ్ఞాపించాడు. అప్పుడు హనుమంతుడు మండుతున్న తన తోకతో మొత్తం లంకను దహనం చేశాడు. అనంతరం హనుమంతుడు మండుతున్న తన తోకని శాంతింపజేయడానికి.. తన తోకకి ఉన్న నిప్పుని చల్లబరచడానికి సముద్రపు నీటిని ఉపయోగించాడు. ఆ సమయంలో హనుమంతుడి శరీరం నుంచి పడిన ఓ చెమట నీటిలోకి జారింది. ఆ చెమట చుక్క వల్ల చేప గర్భవతి అయి మకరధ్వజుడు అనే కొడుకును కన్నది. మకరధ్వజుడు కూడా హనుమంతుని వలె శక్తివంతమైనవాడు. తెలివైనవాడు.

# టీడీపీ కేంద్ర కార్యాలయం లో ప్రజల నుండి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే యార్లగడ్డ



**గన్నవరం,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ లో గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబుతో కలిసి ప్రజల నుండి అర్జీలు, ఫిర్యాదు లు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ప్రజలు వ్యక్తిగత సమస్యలు, భూ వివాదాలు, ఆర్థిక సాయం కోరుతూ, రేషన్ కార్డులు, పింఛన్ లు తదితర సమస్యలపై పెద్ద ఎత్తున అర్జీలు ఇవ్వగా వాటిని స్వీకరించి, బాధితుల సమస్యలను సావధానంగా విని వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీలు ఇవ్వటంతోపాటు, పలు సమస్యలను సంబంధిత అధికారులతో యార్లగడ్డ ఫోన్ లో మాట్లాడి స్పాట్ లో పరిష్కరించారు. మిగిలిన వినతులన్నింటిని సంబంధిత అధికారులకు పంపించారు. వీటికి సత్వర పరిష్కారం చూపుతామని అర్జీదారులకు యార్లగడ్డ హామీ ఇచ్చారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4.45గంటల వరకు ఏకబిగిన 7 గంటలపాటు ఏంతో ఓపికగా అర్జీదారుల సమస్యలను ఆలకించారు. వచ్చిన వాటిలో ఎక్కువ గా భూ వివాదాల కు సంబందించిన అర్జీలు ఉన్నట్లు యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. స్వీకరించిన అర్జీలను పరిష్కారం నిమిత్తం సంబంధిత జిల్లాలో ఎస్పీ లు, కలెక్టర్లకు పంపించామని వీటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించినట్లు యార్లగడ్డ చెప్పారు.

# శ్రీనివాస్ కు ఆర్థిక సాయం చేసిన ఏపీడబ్ల్యూజేఎఫ్ వై.ఎస్ త్వరగా కోలుకోవాలి

- ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు



**కాకినాడ,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలైన అభయ్ దినపత్రిక సంపాదకుడు వై. శ్రీనివాసరావును కాకినాడ గాంధీ నగర్ అరుణ హాస్పిటల్ నందు ఏపీడబ్ల్యూజేఎఫ్ కాకినాడ జిల్లా బృందం పరామర్శించింది. ఈసందర్భంగా ఏపీడబ్ల్యుజిఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్,ముమ్మిడి లక్ష్మణ్, అరుణ హాస్పిటల్ డా.హిమబిందు చేతుల మీదుగా ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఇటీవల కత్తిపూడి రోడ్డు నందు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలై అరుణ హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్న వై.శ్రీనివాసరావు మరింత త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామన్నారు.వైఎస్ మొదటి నుంచి ఏపీడబ్ల్యూజేఎఫ్ కు ఎనలేని కృషి చేశారని,ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చస్త్ర చికిత్స అనంతరం కోరుకుంటున్నారని, మరల యధావిధిగా పూర్తి ఆరోగ్యంతో ఫెడరేషన్ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పుర్రె త్రినాధ్, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ విద్యాలయలో శ్రీ కృష్ణాష్టమి సంబరాలు






**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** సిద్ధార్థ విద్యాలయలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటిగా ప్రీ ప్రైమరీ విద్యార్థులు కృష్ణుడు, గోపిక వేషధారణలతో అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. కృష్ణుని పూజా కార్యక్రమ అనంతరం ప్రీ ప్రైమరీ విద్యార్థులు మొదలుకొని 10 వ తరగతి విద్యార్థుల వరకూ అందరూ చాలా ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని ఆనందించారు. ప్రైమరీ మరియు హై స్కూల్ విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ధనలక్ష్మి ప్రైమరీ ఇంఛార్జ్ శ్రీదేవి విజేతలకు భాహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పిల్లల తలిదండ్రులు అందరూ పాల్గొని ఏ కార్యక్రమని ఘనంగా నిర్వహించారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

- కారణం లేకుండా అర్ధరాత్రిళ్ళు రోడ్లపై తిరగొద్దు
- ట్రిపుల్ రైడింగ్ పైనా కఠిన చర్యలు తప్పవు
- పేకాట,కోడిపందాలు నిర్వహించేవారిపై ఉక్కుపాదం
- మైలవరం టౌన్ లో ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు తీసుకుంటాం
- -మైలవరం సిఐ చంద్రశేఖర్



**మైలవరం,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** జనావాసాల మధ్య బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, సరైన కారణం లేకుండా అర్ధరాత్రులు రోడ్లపై తిరిగితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ హెచ్చరించారు.శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడు తూ ప్రభుత్వ, ప్రైవేటు ఖాళీ స్థలాల్లో అర్ధరాత్రి వరకు కొందరు యువకులు మద్యం సేవించడం,సరైన కారణం లేకుండా బైక్ లపై సంచరించరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని అన్నారు. ముందుగా వీటికి అడ్డుకట్ట వేస్తే గంజాయి ని కూడా కట్టడిచేయవచ్చని సిఐ తెలిపారు.ట్రిపుల్ రైడింగ్ కు పాల్ప డితే అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.మైలవరం సర్కిల్ పరిధిలో జూదం, పేకాట వంటివి అసంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపైనా నిఘా ఉంచామని స్పష్టం చేశారు.మైలవరం టౌన్ లో ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు తీసుకోనున్నట్లు సిఐ చంద్రశేఖర్ వెల్లడించారు.

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

- కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్



**పిఠాపురం,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశా కల్పించడమే తమ లక్ష్యమని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ స్థానిక జనసేన పార్టీ ఇంచార్జి మర్రెడి శ్రీనివాస్ ప్రోద్భలంతో జిల్లా సంయుక్త కలక్టరు పర్యవేక్షణలో 40 కంపెనీలు, 2500 ఉద్యోగ అవకాశాలతో పిఠాపురం టౌన్ నందు ఎస్ఎఫ్ఎస్ స్కూల్ లో మెగా జాబ్ మేళా జిల్లా వికాస సంస్థ ఆద్వర్యంలో చాలా ఘనంగా జరిగింది. సుమారు 2700 మంది పైగా నిరుద్యోగులు పాల్గొనగా 783 మంది పైగా నిరుద్యోగులకు నియామక పత్రాలు అందజేసి వారిని అభినందించారు.భవిష్యత్తులో మరెన్ని జాబ్ మేళాలు నిర్వహించి అనేక అవకాశాల కల్పించడం జరుగుతుంది అని అన్నారు. ఈ ఉద్యోగ మేళాకు కాకినాడ జిల్లా నుండి అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నిరుద్యోగులు,కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

# 24వ బిపి మండల్ దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

- దేశవ్యాప్తంగా బీపీ మండల్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



**హైదారాబాద్,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** ఆగస్టు 7 నుండి ఆగస్టు 25 వరకు బీపీ మండల్ దివస్ కార్యక్రమాలు తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా నేడు, 25వ తారీఖున బిపి మండల్ దివస్ కార్యక్రమాలు, బీపీ మండల్ దివస్ బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వర్ ప్రసాద్ యాదవ్ పుట్టినరోజు జయంతి, విజయోత్సవాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బీసీ కుల సంఘాలు గ్రామ గ్రామాన, మండలలో, నియోజకవర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో బీసీ సంఘాలన్నీ కలిసి వచ్చి బీపీ మండల్ పుట్టినరోజు జయంతి ఉత్సవాలు ఘనంగా జరపాలని బీసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రం కోసం ఏ విధంగా అయితే ఉద్యమం చేసామో అదేవిధంగా బీసీల హక్కులకై మరో యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. మా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర జై బీసీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ బీపీ మండల్ సిఫారసులు అన్ని అమలుపరచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. 1. బీసీల కు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల్లో 27% రిజర్వేషన్ కేటాయించాలి 2. బీసీలకు కేంద్ర ప్రభుత్వం విద్యాలయాల్లో 27% రిజర్వేషన్లను కేటాయించాలి 3.ప్రతిపాదన బీసీలకు ప్రభుత్వాల ద్వారా ఆర్థిక సహాయం 4. బీసీలకు రాజకీయ అధికారంలో వాటా కల్పించాలి 5. ఎస్సీ ఎస్టీ ఇలా మాదిరిగా బీసీలకు అందిస్థాయిలోని ప్రభుత్వ ఉద్యోగాల ప్రమోషన్ లో రిజర్వేషన్లు కల్పించాలి. 6. బిసి బ్యాక్లాగ్ పోస్టులను మూడు సంవత్సరాల తర్వాత జనరల్ కి మార్చాలి.7. బీసీలకు ప్రత్యేక ఆర్థిక మండళ్లు కేటాయించాలి వారు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందేటట్లు చేయాలి. 8.ఎస్సీ ఎస్టీల మాదిరిగా బీసీలకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలి. 9.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాలి. 10. బీసీ విద్యార్థులకు ప్రత్యేకంగా విద్యాలయాలు హాస్టలను కేటాయించాలి నాణ్యమైన విద్యను వసతిని ఉచితంగా ఏర్పాటు చేయాలి.11. ప్రభుత్వము మిగులు భూములను బీసీలకు పంచాలి 12. అత్యంత వెనుకబడిన కులాలకు ప్రత్యేకంగా నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి. మండల్ కమిషన్ సిఫార్సులు అమల్లోతోనే బీసీల అభివృద్ధి సాధ్యమని భేరి రామచందర్ యాదవ్ అన్నారు. రేపు దేశవ్యాప్తంగా, రాష్ట్రాల వ్యాప్తంగా, జిల్లాల వ్యాప్తంగా, నియోజకవర్గాల వ్యాప్తంగా, మండలాల వ్యాప్తంగా, గ్రామ గ్రామాన బిసి రాజకీయ నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ ప్రతినిధులు, బీసీ యువ నాయకులు, బీసీ మహిళా సంఘాలు, బీసీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బీపీ మండల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని రామచందర్ యాదవ్ కోరారు. బీసీల అభివృద్ధి జరగాలంటే బీసీలు ఐక్యమత్యంగా ఉద్యమించి బీసీ రాజ్యాధికారం సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్, మేదరి సంఘం వెంకట్, కృష్ణ గౌడ్, అశోక్ పద్మశాలి, నాయి బ్రాహ్మణ సంఘం కిషన్, రజక సంఘం రాజు, వడ్డీ సంఘం యాదయ్య, యాదవ్ సంగం బాలరాజు యాదవ్, కురుమ సంఘం దేవరాజ్, కుమ్మరి సంఘం నాగరాజు, అన్ని ఎంకబడిన కుల సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# బీపీ మండల్ జయంతి కి తరలి రండి : బుసగాని లక్ష్మయ్య యాదవ్



**తిరుపతి,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** ఓ.బి.సి రిజర్వేషన్ల పితామహుడు, బీహార్ ఏడవ ముఖ్యమంత్రి (బీపీ మండల్) బాబు బిందేశ్వర ప్రసాద్ మండల్ జయంతి ఆదివారం తిరుపతి నగరం డి బి ఆర్ రోడ్డు లో దక్షిణ భారతదేశంలోని మొట్టమొదటిసారిగా నిర్మించిన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించనున్నట్లు బీసీ సంఘర్షణ సమితి నాయకులు బుసగాని లక్ష్మయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీపీ మండల్ ఆగస్టు 25 - 1918 వ సంవత్సరం ఉత్తర బీహార్ లోని “మాదేపుర” గ్రామం నుండి ధనిక యాదవ భూస్వామి కుటుంబంలో జన్మించారని, 30 రోజులు మాత్రమే ముఖ్యమంత్రిగా పని చేశారని తెలిపారు. వెనుకబడిన భారతీయ సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా మరియు విద్యాపరంగా, వెనకబడిన తరగతుల కమిషన్ ఏర్పాటుకు దారి తీసిందని తెలిపారు.బీసీ సంఘర్షణ సమితి నాయకులు అక్కిపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ 1979న అప్పటి ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం చే ఏర్పాటు చేసి ఓబీసీ కమిషన్ అధ్యక్షుడిగా “బిపి మండల్”ను నియమించింద, కమిషన్ యొక్క ప్రదాన అంశం భారతదేశంలోని సామాజిక లేదా విద్యా పరంగా వెనుకబడిన తరగతులను గుర్తించడం మరియు కుల అసమానత,వివక్షను పరిష్కరించడానికి ఏర్పాటయిందని పేర్కొన్నారు. ఇలాంటి గొప్ప మహోన్నతమైన వ్యక్తి బీపీ మండల్ అని బీసీ సంఘర్షణ సమితి నాయకులు కొనియాడారు.ఆదివారం స్థానిక గురువారెడ్డి సమాధుల రోడ్డు లోని బీపీ మండల్ విగ్రహం వద్ద జరగబోయే జయంతి ఉత్సవాలకు పార్టీలకు అతీతంగా బీసీలంతా తరలిరావాలని బీసీ సంఘర్షణ సమితి నాయకులు శ్రీమంతుల రామయ్య , శాకం ప్రభాకర్ , రమణ , సుబ్రహ్మణ్యం యాదవులు పార్టీల కతీతంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు , బీసీ నాయకులు తదితరులు పాల్గొంటారని తెలియజేశారు.

# నీట్ 2024 పరీక్షలలో ఆదిత్య ప్రభంజనం





**కాకినాడ,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** నీట్ 2024 పరీక్షల్లో కాకినాడ గంగరాజు నగర్ బ్రాంచి ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో విజయం సాధించి, ప్రతిష్టాత్మకమైన జిప్మార్ వి.సృజన (715),ఎం.విశ్వంత్ (705) మార్కులు సాధించగా, ఎయిమ్స్ లో ముగ్గురు వై.వైమితారాణి (705),ఎన్.రవికిరణ్(710),ఆర్.రామ్ గోపాల్ (695), మెడికల్ సీట్లు సాధించారని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విజయం సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను ఆదిత్య విద్యా సంస్థల సెక్రటరీ ఎన్.కె.దీపక్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె.మొయినా అభినందించారు.

# కృష్ణాష్టమి వేడుకలకు తరలిరండి : అశోక్ సామ్రాట్ యాదవ్



**తిరుపతి,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** స్థానిక తుడా ఇందిరా మైదానంలో ఈనెల 26వ తేదీ ఉదయం ఏడు నుంచి రాత్రి 10 గంటలు వరకు కృష్ణాష్టమి వేడుకలు తిరుపతిలో అత్యంత ఘనంగా నిర్వహిస్తూనట్లు యాదవ సంఘం నాయకులు అశోక్ సామ్రాట్ యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుని జన్మస్థలమైన ద్వారకాలోని మధుర ఆలయ నమూనాను సినీ తరహాలో భారీ సెట్టింగ్ ఏర్పాటు చేసి తిరుపతి ప్రజలకు కనువిందు చేయనున్నామన్నారు. అదేవిధంగా కృష్ణ జయంతి సందర్భంగా సుమారు 1000 మంది యాదవులు గోవిందరాజు స్వామి గుడి నుండి తుడా మైదానం వరకు ఊరేగింపుగా వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ ఊరేగింపులో గంగిరెద్దులు, దేవరెద్దులు, కోలాటాలు,భజనలు, తప్పేటగుండ్లు, కేరళ డ్రమ్స్ ఇలాంటివి ప్రదర్శింపబడుతాయని ఆయన పేర్కొన్నారు.కృష్ణ నామ , భగవద్గీత , పారా యణం పాదయాత్ర , అన్న ప్రసాదాలు వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, సాయంత్రం పలు సాంస్కృతి కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతిలోని 6 నుంచి 14 సంవత్సరాల వయసుగల చిన్న పిల్లలు రాధాకృష్ణుల వేషధారణలతో రావలసి ఉందని పిలుపునిచ్చారు . సాయంత్రం ఉట్టి మహోత్సవం నాలుగున్నర గంటలకు ఏర్పాటు చేస్తున్నామని వారు తెలియజేశారు. ఈ బృహత్తర కార్యక్రమానికి తిరుపతిలోని యాదవ ప్రముఖులు ప్రజలు వేలాది సంఖ్యలో తరలివచ్చి శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# యోగా శిక్షకులకు దరఖాస్తుల ఆహ్వానం

**మైలవరం,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం పుల్లూరు ప్రభుత్వ హెూమియో వైద్యశాల ఆయుష్ ఆరోగ్య మందిరంలో యోగా శిక్షకులుగా పని చేసేందుకు ఆసక్తి కలిగిన స్త్రీ మరియు పురుష అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక హెూమియో వైద్యశాల వైద్యధికారిణి డాక్టర్. రమత్లేహి శనివారం ప్రకటనలో తెలిపారు.యోగా శిక్షకులుగా పని చేసేవారు యోగా పి.జి లేదా డిప్లొమా ఉన్నవారు అర్హులని, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆమె తెలియజేశారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు పూర్తి చేసిన ధరఖాస్తులను 30.8.2024 శుక్రవారం ఉదయం 11 గంటల లోగా ప్రభుత్వ హెూమియో వైద్యశాల, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, మెయిన్ రోడ్డు, పుల్లూరు, మైలవరం మండలం, ఎన్టీఆర్ జిల్లా నందు సమర్పించాలని కోరారు.మరిన్ని వివరాలకు 9160144584 ఫోన్ నంబర్ ను సంప్రదించాల్సిందిగా డాక్టర్. రమత్లేహి విజ్ఞప్తి చేశారు.

# 156 ఔషధాలపై కేంద్రం నిషేధం

- జాబితాలో జ్వరాలు, నొప్పులు, ఎలర్జీలకు వాడే మందులు

**ఢిల్లీ,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** రోగులకు ముప్పుతెచ్చే అవకాశం ఉందనే కారణంతో కేంద్ర ప్రభుత్వం 156 రకాల ఔషధాలను నిషేధించింది. వీటిని ప్రధానంగా జ్వరం, జలుబు, నొప్పులు, ఎలర్జీలకు మందులుగా వాడుతుంటారు. స్థిర మోతాదులో రెండు, అంతకంటే ఎక్కువ క్రియాశీల ఔషధ పదార్థాలను కలిపి వాడే మందులను (కాంబినేషన్ డ్రగ్సను) కాక్టెయిల్ డ్రగ్స్ అని కూడా వ్యవహరిస్తారు. ఎసెక్లోఫెనాక్ 500 ఎంజీ ం పారాసెటమాల్ 125 ఎంజీ మాత్రలను, మెఫెనమిక్ యాసిడ్ ం పారాసెటమాల్ ఇంజెక్షన్, సెట్రిజెన్ హెచ్సీఎల్ం పారాసెటమాల్ం ఫినైలెఫ్రైన్ హెచ్సీఎల్, లెవోసెట్రిజిన్ం ఫినైలెఫ్రైన్ హెచ్సీఎల్ం పారాసెటమాల్ వంటివి నిషేధిత మందుల జాబితాలో ఉన్నాయి. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదలైంది. సురక్షితమైన ప్రత్యామ్నాయ మందులు ఉండగా ఫిక్స్డ్ డోస్ కాంబినేషన్ (ఎఫ్డీసీ) ఔషధాలను వాడడం ప్రమాదాన్ని ఆహ్వానించడమే అవుతుందని అందులో పేర్కొన్నారు.

# జ్ఞాననేత్రంతో ప్రపంచాన్ని చూడాలి



**కాకినాడ,ఆగష్టు 24 (వార్తాప్రభ) :** జెఎన్టియుకె ప్రాంగణంలో అలూమ్ని ఆడిటోరియం నందు ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ (ఇడబ్ల్యు & జి) డైరెక్టరేట్ ఆధ్వర్యంలో మనఊరు ఫౌండేషన్, కోరమండల్ ఫెర్టిలైజర్స్, రోటరీ క్లబ్, ఆదిత్య విద్యాసంస్థలు, ధరిత్రీ రక్షణ సమితి, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల సహకారంతో విద్యార్థులకు 'వ్యక్తిత్వ వికాసం, అభిరుచులు' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సుకు ఇన్చార్జి ఉపకలపతి ప్రొ.కెవిఎస్. మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా ముఖ్య వక్తగా కాకినాడ జిల్లా ఫారెస్టు ఆఫీసర్ ఎస్. భరణి,అతిథిగా రంపచోడవరం జిల్లా ఫారెస్టు అధికారి జి. నరేంద్రన్ విచ్చేయగా ఇఓడబ్ల్యు అండ్ జి ఇన్చార్జి డైరెక్టర్ ప్రొ. యు.వి.రత్నకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకలపతి ప్రొ. కెవిఎస్ జి. మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతీ మనిషి జీవితకాలపు విద్యార్థి అని, జ్ఞాననేత్రంతో మనం ప్రపంచాన్ని చూడాలన్నారు. పర్వతాలను జయించిన అడవి రాణి ఎస్. భరణి అని పేర్కొన్నారు. టాంజానియాలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన తొలి సివిల్ సర్వెంట్ ఎస్.భరణి అని, ఆమెను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు చిన్నతనం నుండే తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అందం అనేది మన గమ్యంలో ఉండదని, అది మన జీవన ప్రయాణంలో ఉంటుందని, మీరు కాకపోతే, ఎవరు? ఇప్పుడు కాకపోతే, ఎప్పుడు? అనే పదాలను ఎప్పుడూ గుర్తుపెట్టుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాకారం చేసుకునేలా ముందుకు వెళ్లాలన్నారు.కాకినాడ జిల్లా ఫారెస్టు ఆఫీసర్ ఎస్.భరణి 'నా ప్రయాణం' అనే అంశంతో తన జీవితంలో జరిగిన సంఘటనలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. మన జీవిత ప్రయాణంలో గెలుపోటములు సహజమని, వాటిని అధిగమించి మనలోని సానుకూల అంశాలను అన్వేషించి ముందుకు వెళ్లినప్పుడే విజయం వరిస్తుందన్నారు. వయస్సు పెరిగినా మనలోని మనస్సు ఎప్పుడూ చిన్న పిల్లవాడిలానే ఉంటుందని, ప్రతీ సానుకూలతను అన్వేషించి విజయాన్ని అందుకోవాలన్నారు.కళాశాల స్థాయిలో విద్యార్థులకు అనేక రంగాలలో ఎన్నో అవకాశాలు లభిస్తాయని,ఆ అవకాశాలను అందిపుచ్చుకుని మనల్ని మనం మార్చుకున్నప్పుడే విజేతలుగా నిలుస్తామన్నారు. ఎటువంటి ప్రతికూలత అంశంలోనైనా భయపడకూడదని, ధైర్యంగా ముందడుగు వేసి అనుకున్న లక్ష్యం కోసం కృషి చేయాలన్నారు. ఎదుటవారి కోసం ఆలోచించకుండా మనలోని మనస్సు చెప్పినట్లు నడుచుకున్నప్పుడే మనం చేయగలమనే నమ్మకం ఏర్పడుతుందన్నారు.మనం ఎగరలేనప్పుడు పరిగెత్తాలని, పరిగెత్తలేనపుడు నడవాలని, నడవలేనపుడు పాకుతూ నడిచే వరకు ప్రయత్నం చేసినపుడే విజయం వైపు అడుగులు పడతాయన్నారు.ధృడమైన వ్యక్తిత్వాన్ని, నడవడికను అలవర్చుకుని కుటుంబ సభ్యులు, స్నేహితుల సహకారం ఉన్నప్పుడు మనం ఏర్పర్చుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు మార్గం సుగుమమవుతుందన్నారు. అటువంటి ధృడసంకల్పంతో ఐఎఫ్ఎస్ అధికారిణిగా విధులు నిర్వర్తిస్తున్న తనకు పర్వతారోహణపై మక్కువ ఏర్పడడంతో దాన్ని ఒక అభిరుచిగా మలచుకున్నానన్నారు.ఆ అభిరుచితో డార్జిలింగ్లోని హిమాలయన్ మౌంటనీరింగ్ ఇనిస్టిట్యూట్ లో శిక్షణ పొందానన్నారు. కీలి మంజారో పర్వతాన్ని అధిరోహించి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తాను ఆ విజయాన్ని మహిళలకు అంకితం చేశానన్నారు. అలాగే ఆగష్టు 15న యూరప్ లోనే అతి పెద్దదైన రష్యాలోని ఎల్బరస్ పర్వతాన్ని ఎంత ఒత్తిడి ఎదురైనా చిరునవ్వుతో అధిరోహించానన్నారు. ఎంత ఒత్తిడి ఉన్నా చిరునవ్వుతో ఉండాలని, ఆ చిరునవ్వు ఉన్నప్పుడు మనం కిందపడినా ఆత్మవిశ్వాసంతో మళ్లీ లేవగలమన్నారు.తదుపరి జిల్లా ఫారెస్టు ఆఫీసర్ ఎస్. భరణి విద్యార్థులతో ముచ్చటించి వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. రంపచోడవరం జిల్లా ఫారెస్టు అధికారి జి.జి. నరేంద్రన్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్న అందరికీ ఇప్పటికే ఒక లక్ష్యం ఉంటుందని, వాటిని సాధించేందుకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగపర్చుకోవాలన్నారు. విద్యార్థిగా మీరు ఎంత నేర్చుకుంటారో మీకు నచ్చిన రంగంలో అంతే సరదాగా గడపాలని సూచించారు. అనంతరం కాకినాడ జిల్లా ఫారెస్టు ఆఫీసర్ ఎస్.భరణి, రంపచోడవరం జిల్లా ఫారెస్టు అధికారి జి.జి.నరేంద్రన్, ఐఎఫ్ఎస్ దంపతులను అతిథులు, అధికారులు తదితరులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపకులపతి ప్రొ.జివిఆర్. ప్రసాదరాజు, ఇఓడబ్ల్యు,జీ ఇన్చార్జి డైరెక్టర్ ప్రొ.యువి. రత్నకుమారి,ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్. సుగుణ,బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు చైర్మన్ డా.బాదం బాలకృష్ణ, ధరిత్రీ రక్షణ సమితి అధ్యక్షురాలు సురేఖ,మనఊరు ఫౌండేషన్ వ్యవస్థాపకులు విద్యాసాగర్,రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ బి. ఆనంద్, కోరమండల్ ఫెర్టిలైజర్స్ నుండి పద్మనాభం, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జిల్లా అధికారులు, అధ్యాపకులు,జెఎన్టియుకె,ఐడియల్ ఇంజనీరింగ్ కళాశాల, మున్సిపల్ హైస్కూళ్ల నుండి 400 మంది విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

